నమస్తే తెలంగాణ
రంగారెడ్డి

వాతావరణం
గరిష్ఠం 28°
కనిష్ఠం 14°

శనివారం 6, జనవరి 2018 ntnews.com ntrangareddy.com పేజీలు : 16



సభలో ప్రసంగిస్తున్న మంత్రి కేటీఆర్



సాహెబ్‌నగర్‌లో రిజర్వాయర్‌ను ప్రారంభిస్తున్న మంత్రులు కేటీఆర్, మహేందర్‌రెడ్డి, ఎంపీ మల్లారెడ్డి, నగర మేయర్ రామ్మోహన్, ఎమ్మెల్యేలు కృష్ణారెడ్డి, ఆర్.కృష్ణయ్య, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్

జూన్ కల్లా..
ఎల్‌బీనగర్ మెట్రో

- అభివృద్ధిలో దూసుకుపోతున్న నగరం
- దివ్యాంగుల కోసం సెన్సర్ పార్కు ప్రారంభం
- ఏడు రిజర్వాయర్లు, ఇండోర్‌స్టేడియం షురూ
- రూ.31వేల కోట్లతో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం
- మంత్రి కేటీఆర్

సెంటర్ స్ప్రెడ్‌లో..

రైతులకు 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరాతో దేశంలోనే చరిత్ర సృష్టించిన తెలంగాణ, అనేక రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోతూ ఆదర్శంగా నిలుస్తున్నదని మంత్రి కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఎల్‌బీనగర్ నియోజకవర్గ పరిధిలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. రూ.325కోట్లతో నిర్మించిన ఏడు రిజర్వాయర్లతోపాటు దేశంలోనే ప్రప్రథమంగా మలక్‌పేటలో దివ్యాంగుల కోసం నిర్మించిన జాతీయ సెన్సర్ పార్క్, మూసారాంబాగ్ డివిజన్ పరిధిలోని సిరిపురం కాలనీలో కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఇండోర్ స్టేడియాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవ కానుకగా జూన్2 నుంచి ఎల్‌బీనగర్‌లో మెట్రో పరుగులు పెట్టిస్తామన్నారు. జీహెచ్‌ఎంసీలో విలీనమైన మున్సిపాలిటీల్లో తాగునీటి కొరతను తీర్చినట్లే 31 వేల కోట్లతో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు.

- సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ

సత్వర వైద్య సేవలకు
సర్కారు చర్యలు



ఏఎన్‌ఎంలకు రూ.10వేల సబ్సిడీపై స్కూటీలు

- తొలి విడుతలో జిల్లాలో 277మందికి వాహనాలు
- గ్రామీణ వైద్య సేవల్లో మరొక ముందడుగు
- సంతోషం వ్యక్తంచేస్తున్న ఏఎన్‌ఎంలు

› 3

(ఇబ్రహీంపట్నం, నమస్తేతెలంగాణ)
గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యంపై టీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది. పల్లె ప్రజలకు సత్వర వైద్యం అందించేందుకు ఏఎన్‌ఎంలకు సబ్సిడీపై వాహన సౌకర్యాన్ని కల్పిస్తున్నది. మారుమూల గ్రామాల్లో పనిచేసే ఏఎన్‌ఎమ్‌లు ప్రస్తుతం రెండు, గ్రామాల్లో సేవలందిస్తుండగా.. సకాలంలో చేరుకునేందుకు వీలుగా రూ.10వేల సబ్సిడీలతో స్కూటీలను ఇస్తున్నది. జిల్లావ్యాప్తంగా 600మంది ఏఎన్‌ఎంలు ఉండగా.. 330మంది వాహనాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. మొదటి విడుతలో 277మందికి అవకాశం ఇచ్చేందుకు జిల్లా వైద్యారోగ్యశాఖ యంత్రాంగం దరఖాస్తులను పరిశీలిస్తున్నది.




జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యురాలి పర్యటన

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యురాలు మాయాచింతమన్ ఇవంతే శుక్రవారం జిల్లాలో పర్యటించారు. శేరిలింగంపల్లి మండలంలోని గోపనపల్లితండాను సందర్శించిన ఆమె పలు అంశాలపై గిరిజనులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జమనగల్లు పాఠశాల విద్యార్థినులు, అధికారులతో కలిసి కొద్దిసేపు సంప్రదాయ నృత్యం చేశారు.

› 11

జిన్నింగ్ మిల్లులో అగ్ని ప్రమాదం



నందిగామ మండలంలోని హరిహర జిన్నింగ్ మిల్లులో శుక్రవారం రాత్రి షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగింది. రూ.50లక్షల పత్తి దగ్ధమైనట్లు నిర్వాహకులు వాపోతున్నారు.

› 15

షాద్‌నగర్

ntnews.com ntrangareddy.com

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ గణేశ్‌రావు

షాద్‌నగర్ టౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థుల ఆరోగ్యంపై వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ గణేష్‌రావు, ఆర్‌బీఎస్‌కే జిల్లా కోఆర్డినేటర్ చందునాయక్ అన్నారు. రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే) ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం కంటి, దంత, చెవి వైద్య పరీక్షలు నిర్వహించారు. వారు ముఖ్య అతిథులుగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండొద్దనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్‌బీఎస్‌కే సిబ్బంది ప్రతీ పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. అందులో భాగంగా కంటి, దంత, చెవి సమస్యలున్న వారి కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం అవసరమైన వారికి కంటి అద్దాలు, వినికిడి పరికరాలను, దంత సమస్య ఉన్నవారికి చికిత్స అందజేస్తామన్నారు. 322 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించామని, వైద్య శిబిరం ఈ నెల 8, 9తేదీల్లో కూడా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పారా మెడికల్ ఆఫీసర్ ఉపేందర్, ఎస్‌ఓ కృష్ణ, డిప్యూటీ జిల్లా వైద్యాధికారి దినేశ్‌కుమార్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, డాక్టర్లు విజయలక్ష్మి, సత్యనారాయణ, ప్రశాంతి, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న ఆర్‌బీఎస్‌కే జిల్లా కోఆర్డినేటర్ చందునాయక్

ట్రెజరీ కార్యాలయంలోకి పాము..

షాద్‌నగర్, నమస్తే తెలంగాణ : స్థానిక తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని డివిజనల్ సబ్ ట్రెజరీ కార్యాలయంలోకి శుక్రవారం పాము దూరింది. దాన్ని చూసిన కార్యాలయ అధికారులు, సిబ్బంది భయంతో బయటకు పరుగులు తీశారు. అనంతరం అక్కడే ఉన్న ఓ వ్యక్తి పామును చంపేశాడు. కార్యాలయం పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం ఉండడంతోపాటు కార్యాలయం అపరిశుభ్రంగా ఉండడంతోనే పాములు వస్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.



ట్రెజరీ కార్యాలయంలో దూరిన పామును చంపి తీసుకెళ్తున్న వ్యక్తి

నేడు ఎమ్మెల్యే అంజయ్య పర్యటన

కొందుర్గు : కొందుర్గు, జిల్లెడ్‌చౌదరిగూడ మండలాల్లోని ఆయా గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ శనివారం పర్యటించనున్నట్లు టీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు రాజేష్‌పటేల్, నర్సింగరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొందుర్గు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం, జిల్లెడ్‌చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్ ఉన్నత పాఠశాలలో తరగతి గదుల ప్రారంభోత్సవం, గుర్రంపల్లి, పద్మారం, చౌదరిగూడ గ్రామాల్లో మిషన్ భగీరథ ట్యాంకులకు భూమిపూజ చేయనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల టీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

నేడు జాబ్‌మేళా

షాద్‌నగర్ టౌన్ : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల మహిళా సమఖ్య ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10గంటలకు నిరుద్యోగ యువతీ, యువకులకు జాబ్‌మేళా నిర్వహిస్తునట్లు ఏపీఎం నగేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో హోటల్ మేనేజ్‌మెంట్, సెల్ ఫోన్ రిపేరింగ్, మోటర్ డ్రైవింగ్ వంటి వాటిపై జాబ్‌మేళా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జాబ్‌మేళాకు జిల్లా జాబ్స్ డైరెక్టర్ హమీద్ హాజరవుతునట్లు తెలిపారు. 10వ తరగతి నుంచి పీజీ పూర్తి చేసి, 18సంవత్సరాల నుంచి 40సంవత్సరాల్లోపు వారు జాబ్‌మేళాకు హాజరు కావాలని సూచించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ అసోసియేషన్

జిల్లా కోశాధికారి లక్ష్మన్నకు సన్మానం

షాద్‌నగర్, నమస్తే తెలంగాణ : ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ జిల్లా కోశాధికారిగా ఎన్నికైన ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మన్నను కళాశాల ఆవరణలో అధ్యాపకులు శుక్రవారం సన్మానించారు. అదేవిధంగా జూనియర్ లెక్చరర్ల సంఘం జిల్లా సభ్యుడిగా ఎన్నికైన శివభాస్కర్, గెస్ట్ లెక్చరర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన శ్రీకాంత్‌గౌడ్‌లను తోటి అధ్యాపకులు సన్మానించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువత సేవాగుణాన్ని అలవర్చుకోవాలి

కొత్తూరు : యువత సేవాగుణాన్ని అలవర్చుకోవాలని ఏకదంత యువజన సంఘం అధ్యక్షుడు నరేశ్‌చారి అన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు శుక్రవారం బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని, యువత, యువజన సంఘాలు పేదలకు సహాయాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు శివకుమార్‌చారి, అమిత్, సాయిఅరుణ్ యాదవ్, శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

షాద్‌నగర్ టౌన్ : పీఆర్టీయూ క్యాలెండర్, డైరీని స్థానిక అతిథి గృహంలో ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నయ్య మాట్లాడుతూ కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు స్వామి, ప్రధాన కార్యదర్శి కేశవులు, మండలాధ్యక్షుడు వెంకటయ్య, ఉపాధ్యక్షుడు వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి రామసత్యనారాయణ, సభ్యులు చంద్రశేఖర్, సత్యనారాయణరెడ్డి, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్యామ్, రమేశ్ పాల్గొన్నారు.



క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

తెలంగాణ కార్మిక సంఘం క్యాలెండర్..

షాద్‌నగర్ రూరల్ : తెలంగాణ కార్మిక సంక్షేమ సంఘం అధ్వర్యంలో రూపొందించిన 2018 క్యాలెండర్‌ను ఏసీపీ సురేందర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు తగాదాలకు దూరంగా ఐకమత్యంతో ఉండాలన్నారు. కార్యక్రమంలో కొత్తూరు సీఐ మధుసూదన్, కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ కన్వీనర్ పినపాక ప్రభాకర్, నాయకులు అశోక్‌కుమార్‌గౌడ్, బాలరాజుగౌడ్, రాఘవేందర్ రెడ్డి, వెంకటేష్‌గౌడ్, కుమార్, భాస్కర్, వేణు, అచ్యుత్, రాజేందర్‌గౌడ్, నర్సయ్యగౌడ్, జైపాల్‌రెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఏసీపీ సురేందర్

గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు

షాద్‌నగర్ టౌన్ : సంకష్టహర చతుర్థిని పురస్కరించుకుని పట్టణంలోని శివమారుతిగీతా అయ్యప్ప మందిరంలోని గణపతి ఆలయంలో సాయి మిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కోశాధికారి బండారి రమేశ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి విశేష అభిషేకం, ప్రత్యేక అలంకరణ పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు అర్చకులు సంతోష్ తెలిపారు. అనంతరం భక్తులు ఆలయం చుట్టూ 108 ప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చింటు, అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు.



గణపతికి ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

మహిళలు ఆర్థికంగా ఎదుగాలి

కొందుర్గు : గ్రామీణ మహిళలు బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదుగాలని ఏపీజీవీబీ మేనేజర్ రణవీర్‌సింగ్ అన్నారు. జిల్లెడ్‌చౌదరిగూడ మండల కేంద్రంలో బ్యాంకు రుణాల వినియోగంపై మహిళా సంఘాల సభ్యులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణాలు తీసుకున్న మహిళా సంఘాల సభ్యులు సకాలంలో చెల్లించి కొత్త రుణాలు తీసుకోవాలన్నారు. మండలంలోని మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చేందుకు రూ.4కోట్లు ఉన్నాయన్నారు. గ్రామ సంఘం సభ్యులు, వీబీకేలు మహిళలకు అవగాహన కల్పించి బ్యాంకు రుణాలు పొందేలా చూడాలని సూచించారు. గ్రామాల్లో స్వైపింగ్ మిషన్ల ద్వారా డబ్బు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం సోమయ్య, వెంకటేశ్వర్లు, సుదర్శన్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏపీజీవీబీ మేనేజర్ రణవీర్‌సింగ్

మహిళా సంఘాలు పటిష్టంగా పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం సోమయ్య

కొందుర్గు : గ్రామాల్లోని మహిళా సంఘాలు పటిష్టంగా పనిచేయాలని జిల్లెడ్‌చౌదరిగూడ ఏపీఎం సోమయ్య అన్నారు. మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో శుక్రవారం మాహిళా సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే ఇతరులకు అవకాశం కల్పించిన వారవుతారని పేర్కొన్నారు. ప్రతి మహిళ.. సంఘంలో ఉండే విధంగా చూడాలని గ్రామ సంఘం అధ్యక్షులు, వీబీకేలకు సూచించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రుణాలు, యంత్రాలు, పాడి పశువులను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో సీసీ స్వర్ణలత, గ్రామ సంఘం అధ్యక్షులు, వీబీకేలు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలి



మామిడిపల్లి గ్రామంలో గేదెకు టీకా వేస్తున్న పశు వైద్యాధికారి సునీత

కొత్తూరు : పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పనిసరిగా వేయించాలని నందిగామ పశువైద్యాధికారి సునీత అన్నారు. కొత్తూరు, నందిగామ పశు వైద్యాధికారులు స్ఫూర్తి, సునీత ఆధ్వర్యంలో మండలంలోని ఇన్ముల్‌నర్వ, మామిడిపల్లి గ్రామాల్లో శుక్రవారం పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశులకు వ్యాధులు సోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, గాలికుంటు నివారణ టీకాలను తప్పనిసరిగా వేయించాలని రైతులకు సూచించారు. ఇన్ముల్‌నర్వ గ్రామంలో 450 పశువులకు, మామిడిపల్లిలో 354 పశువులకు టీకాలు వేసినట్లు అధికారులు తెలిపారు. పశు వైద్య సిబ్బంది బాలరాజు, జ్యోతి, అన్నపూర్ణ, లింగం, జంగయ్య, నర్సింహ, నరేందర్‌గౌడ్, కృష్ణ, రవి, శ్రీధర్, రవికుమార్ పాల్గొన్నారు.

స్టేట్ టీం సభ్యుల పరిశీలిన

కేశంపేట : మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల, పాపిరెడ్డిగూడ పాఠశాలను విద్యాశాఖ స్టేట్ టీం సభ్యులు సువర్ణ వినాయక్, రవీందర్ శుక్రవారం పరిశీలించారు. భోధనపై ఉపాధ్యాయులతో చర్చించారు. విద్యార్థులు చదవడం, రాయడం, సులభంగా లెక్కలు చేయడం, సమగ్ర నిరంతర మూల్యాంకనం అంశాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా విద్యాభోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఎంఈఓ మనోహర్, ప్రధానోపాధ్యాయులు వెంకటయ్యగౌడ్, గౌసియాబేగం, ఉపాధ్యాయులు ఉన్నారు.



పాపిరెడ్డిగూడ పాఠశాలలో టీం సభ్యులు

సత్వర వైద్య సేవలకు సర్కారు చర్యలు

- ❖ ఏఎన్ఎంలకు సబ్సిడీపై స్కూటీలు
- ❖ తొలివిడుతలో జిల్లాలో 277మందికి
- ❖ గ్రామీణ వైద్య సేవల్లో మరొక ముందడుగు

ఇబ్రహీంపట్నం, నమస్తేతెలంగాణ: గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలందించేందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం ఏఎన్ఎంలను మరింత పోత్సహిస్తున్నది. ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎంలు సకాలంలో గ్రామాలకు వెళ్లి వైద్యసేవలందించడానికి వారికి వాహన సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొస్తున్నది. ఏఎన్ఎంలకు బస్సుల్లో గ్రామాలకు వెళ్లడం ఇబ్బందికరంగా మారడంతో సబ్సీడీపైన వారికి వాహన సౌకర్యం కల్పిస్తున్నది. జిల్లాలో పనిచేస్తూ.. వాహనం కోసం ఆసక్తి ఉన్న ఏఎన్ఎంలందరికీ ప్రాజెక్టు రెక్కలు పథకం కింద దరఖాస్తు చేసుకున్న వెంటనే వాహనాలను ఇప్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో ఏఎన్ఎంకు రెండు నుంచి మూడు గ్రామాల చొప్పున ఉన్నాయి. ఏఎన్ఎంలకు వాహన సౌకర్యం కల్పిస్తే గ్రామీణ ప్రాంతాలకు సత్వర వైద్యం అందించవచ్చని ప్రభుత్వం భావించింది. అందులో భాగంగా ఒకొక్క వాహనానికి ప్రభుత్వం రూ.10వేలు సబ్సిడీ ఇస్తున్నది. దీంతో ఐదు వాహన కంపణీలు ముందుకొచ్చాయి. ఇందులో ఒక్కొక్క వాహన కంపెనీ రెండు నుంచి ఏడుశాతం వరకు డిస్కౌంట్ కల్పిస్తున్నది. కొనుగోలు చేసిన వాహనంపై ప్రతినెలా 350 నుంచి 500వరకు ఈఎంఐను ఏఎన్ఎం వేతనంలో కట్ చేస్తారు. దీంతో జిల్లావ్యాప్తంగా ఉన్న ఏఎన్ఎంలు పెద్ద ఎత్తున ముందుకొచ్చి వాహనాలకు దరఖాస్తులు చేసుకున్నారు. ఈ దరఖాస్తుల్లో అర్హులైన వారిని ఎంపిక చేయడానికి జిల్లావైద్యరోగ్యశాఖాధికారి కసరత్తు చేస్తున్నారు.

జిల్లాలో 277మంది ఏఎన్ఎమ్‌లకు..

జిల్లాలో 600 మంది ఏఎన్ఎంలు పనిచేస్తున్నారు. ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, షాద్‌నగర్, రాజేంద్రనగర్‌తోపాటు ఆమనగల్లు, మాడ్గుల, తల కొండపల్లి,



ఏఎన్ఎమ్‌లతో కలిసి వాహనాలను ఎంపిక చేస్తున్న జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి

కడ్తాల్ మండలాల్లోని వివిధ గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రాజెక్టు రెక్కలు పథకంలో భాగంగా మొదటి విడుతలో 330మంది ఏఎన్ఎంలు వాహనాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులను పరిశీలించిన జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి మొదటి విడుతలో 277మందికి వాహనాలు అందజేయడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందులో 215మంది హోండా కంపెనీకి చెందిన స్కూటీలు, 36మంది హీరో కంపెనీకి, 22మంది టీవీఎస్, నలుగురు యమహా కంపెనీకి చెందిన వాహనాలకు దరఖాస్తులు చేసుకున్నారు. వీరందరికీ త్వరలోనే వాహనాలను అందజేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే, మిగిలిన వారికి రెండోవిడుతలో వాహనాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఏఎన్ఎంల సంతోషం

టీఆర్ఎస్ ప్రభుత్వం ఏఎన్ఎంల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వాహనసౌకర్యాలు కల్పించడం ఎంతో సంతోషంగా ఉందని ఏఎన్ఎంలు భావిస్తున్నారు. ఇన్నాళ్లు బస్సుల ద్వారా గ్రామాలకు వెళ్లి వైద్యసేవలు అందించేవారమని, మారుమూల గ్రామాలకు సరైన సమయంలో బస్సులు రాక కాలినడకన కూడా వెళ్లేవారమన్నారు. సీఎం కేసీఆర్ ఏఎన్ఎంలకు సబ్సిడీపై వాహనాలు ఇవ్వడమే కాకుండా డిస్కౌంట్ ఇప్పించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వాహనాలతో సకాలంలో గ్రామాలకు వెళ్లి మరింత మెరుగైన వైద్యసేవలందించడానికి కృషిచేస్తామని అన్నారు.

త్వరలోనే ఏఎన్ఎంలకు వాహనాలు



జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో వైద్య సేవలను మెరుగుపర్చడం కోసం ఏఎన్ఎంలకు సబ్సిడీపై వాహనాలను సమకూరుస్తున్నారు. ప్రాజెక్టు రెక్కలు పథకం కింద మొదటి విడుత జిల్లాలో 277మంది ఏఎన్ఎంలకు వాహనాలు అందజేస్తాం. మిగిలిన వారికి రెండోవిడుతలో ఇస్తాం. మొదటి విడుతలో దరఖాస్తు చేసుకున్న వారు ఎంపికచేసుకున్న వాహనాలను ఇప్పిస్తున్నాం.

– బాలాజీపవర్, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి

చాలా సంతోషంగా ఉంది



గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎంల ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం వాహన సౌకర్యం కల్పించడం ఎంతో సంతోషంగా ఉంది. ఇంతకాలం గ్రామాలకు బస్సుల ద్వారా వెళ్లి వైద్యసేవలు అందించేవారం. గ్రామీణ ప్రాంతాల్లో సత్వర వైద్యసేవలందించడానికి టీఆర్ఎస్ ప్రభుత్వం ఏఎన్ఎంలకు సబ్సిడీపై వాహనాలను ఇప్పించడానికి ముందుకు రావడంతో మేమంతా సంతోషం వ్యక్తం చేస్తున్నాం. వాహనాలతో సకాలంలో గ్రామాలకు వెళ్లి ఉత్సాహంతో వైద్యసేవలందిస్తాం.

– సౌభాగ్య, ఏఎన్ఎం ఇబ్రహీంపట్నం

ప్రజల సహకారంతోనే అభివృద్ధి

- ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



వ్యాసరచన పోటీల విజేతకు బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మున్సిపల్ చైర్మన్ విశ్వం

షాద్‌నగర్, నమస్తే తెలంగాణ: ప్రజల సహకారం ఉంటేనే ఆ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హరితహారంపై అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అమలు కావాలంటే ప్రజల సహకారం తప్పనిసరని అభిప్రాయపడ్డారు. వాయుకాలుష్యం నుంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే కచ్చితంగా చెట్లను పెంచాలని, అందుకు అన్ని వర్గాల ప్రజలు మొక్కలను నాటాలని కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మానవుడు ఆరోగ్యంగా ఉంటారనే విషయాన్ని అన్ని వర్గాల ప్రజలు గ్రహించాలని కోరారు. పట్టణ సుందరీకరణలో భాగంగా పట్టణ వాసులు చెత్తను ఇష్టానుసారంగా పారబోయొద్దని చెప్పారు. తమ కాలనీల్లో ఉండే సమస్యలను తక్షణమే అధికారులకు తెలియజేస్తే పరిష్కారానికి కృషిచేస్తారని పేర్కొన్నారు. మున్సిపాలిటీ యాప్ ద్వారా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకపోవచ్చని తెలిపారు. అదేవిధంగా నీటి సమస్యను అధిగమించేందుకు ప్రతి ఇంటికీ ఇంకుడు గుంతను ఏర్పాటుచేసుకోవాలని కోరారు. ఇందులో భాగంగానే హరితహారం వ్యాస రచన పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జిల్లెల వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శరత్‌చంద్ర, కౌన్సిలర్లు రాజేందర్‌రెడ్డి, పీ చెన్నయ్య, కృష్ణవేణి, కే చెన్నయ్య, రశీదా, మైమూద, భీమమ్మ, పట్టణ ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న భిక్షపతి

ఇబ్రహీంపట్నంరూరల్ : మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామానికి చెందిన ప్రముఖ సంఘసేవకుడు బజారు భిక్షపతి సావిత్రిబాయి పూలే సంక్షేమ సంఘం నుంచి రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపిక చేశారు. ఈ అవార్డును దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని వరంగల్‌జిల్లాలోని హన్మంకొండ అంబేద్కర్ ఆడిటోరియంలో సావిత్రిబాయిపూలే ప్రజాసంక్షేమ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు నేవూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షుడు జంపాల కృష్ణమూర్తిల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా బజారు భిక్షపతి మాట్లాడుతూ.. తనకు సావిత్రిబాయి పూలే సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అవార్డు రావడం ఎంతోసంతోషంగా ఉందన్నారు. మున్ముందు కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడం, పేద విద్యార్థులకు నోటుపుస్తకాలు, పాఠ్యపుస్తకాలు అందజేయడంతోపాటు పేద విద్యార్థుల చదువుకు తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. తనను రాష్ట్రస్థాయి అవార్డును అందజేసినందుకు ఆ సంఘం నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



సావిత్రిబాయి పూలే రాష్ట్రస్థాయి అవార్డు అందుకుంటున్న భిక్షపతి

పరిశోధనలు సమాజానికి ఉపయోగపడాలి

- ❖ గురునానక్ ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ సదస్సు
- ❖ హాజరైన ప్రముఖులు

ఇబ్రహీంపట్నం, నమస్తేతెలంగాణ: మెకానికల్ ఇంజినీరింగ్ రంగంలో జరిగే పరిశోధనలు సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని అడ్వాన్స్‌డ్ ఇన్స్టిట్యూట్ ఆ మేథమెటిక్స్ స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్ గచ్చిబౌలి డైరెక్టర్ డీఎన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏఐటీఇ న్యూఢిల్లీ వారి ఆర్థిక సాయంతో శుక్రవారం అంతర్జాతీయ మెకానికల్ మొదటి సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన డీఎన్ రెడ్డి మాట్లాడుతూ.. త్రీడీప్రింటింగ్ ఆరిఫిషియల్ ఇంటెలిజెన్స్ రోబోటక్స్ నానోమెటీరియల్స్‌మెమ్స్, నెమ్స్, అడ్వాన్స్‌డ్ కాంపోజిట్ మెటీరియల్స్, హైబ్రీడ్ వెహికిల్స్ వంటి ఆధునిక అంశాలపై పరిశోధనలలో ముందుకు సాగాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు మెకానిక్ ఇంజినీరింగ్‌పై దృష్టి సారించాలన్నారు. అనంతరం గురునానక్ ఇంజినీరింగ్ కళాశాల వైస్‌చైర్మన్ గగన్‌దీప్‌సింగ్ కోహ్లీ మాట్లాడుతూ.. అంతర్జాతీయ మెకానికల్ సదస్సుకు తమ కళాశాల వేదిక కావడం, ఇక్కడ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ సదస్సును 5, 6 తేదీల్లో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎన్ఐటీ డైరెక్టర్ ఎం రామలింగం, జీఎన్ఐటీ ప్రిన్సిపాల్ శ్రీనాథ్‌రెడ్డి, హెచ్ఓడీలు విజయ్‌కుమార్, హరినాత్‌రెడ్డి, అధ్యాపకులతోపాటు 400 మంది వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ సదస్సు బ్రోచర్‌ను విడుదల చేస్తున్న కళాశాల వైస్ చైర్మన్ గగన్‌దీప్‌సింగ్ కోహ్లీ, పలు రాష్ట్రాల ప్రతినిధులు

అసైన్డ్ భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని తహసీల్దార్‌కు వినతి

అబ్దుల్లాపూర్‌మెట్: అనాజ్‌పూర్ గ్రామంలోని సర్వే నెం. 275,276,277, 278, 281లో ఉన్న అసైన్డ్ భూమి నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం మండల తహసీల్దార్ సీహెచ్ విజయకు బాధితులు వినతి పత్రం ఇచ్చారు. గతంలో ప్రభుత్వం 100 మందికి పట్టాలు ఇచ్చిందని అప్పటి నుంచి సాగు చేసుకుంటున్నామని వారు తెలిపారు. పస్తుతం పహాణిలో తమ పేరు రావడంలేదని వివరించారు. పహాణిలో తమ పేర్లను నమోదు చేసి పాసు పుస్తకాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధితులు పెండ్యాల భిక్షపతి, కావాలి రాములు, ఎర్కలి మహేశ్, ఇంజమూరి రవీందర్, తాటిపల్లి సామయ్య, పాలెం వెంకటయ్య, మండలి పోచయ్య, ఎర్కలి కృష్ణ తదితరులున్నారు.

NEET MODEL PAPER



Nakrekanti Seenaiah
Senior Lecturer
Expert in Neet
Hyderabad



Continue From Jan 5th

53) (A): Ovulation takes place When the blood level of luteinizing hormone is high
(R): Luteinizing hormone is responsible for ovulation
1) If both A & R are true and R is the correct explanation of the A
2) If both A & R are true but R is not the correct explanation of the A
3) If A is true, but R is false
4) If both A & R are false

54) Correct sequence of hormone secretion from the beginning of menstruation is
1) FSH, progesterone, estrogen
2) Estrogen, FSH, Progesterone
3) FSH, estrogen, progesterone
4) Estrogen, progesterone, FSH

55) Which of the following chemicals can be used under chemical methods for contraception ?
1) Lactic acid 2) Boric acid
3) Citric acid 4) All of these

56) Find the correct match

Column I	Column II
a) Phenotype	i) G. Shull
b) Heterosis	ii) Johansson
c) Heterozygous	iii) Correns
d) Incomplete dominance	iv) Bateson

1) a-ii,b-I,c-iv,d-iii 2) a-ii,b-I,c-iii,d-iv
3) a-iv,b-I,c-iii,d-ii 4) a-I,b-ii,c-iii,d-iv

57) When red and white flowered Mirabilis plants are crossed all pink flower are produced in F1 generation . When F_1 progeny is selfed, the expected phenotypic and genotypic ratios are, respectively
1) 1:2:1 & 3:1 2) 3:1 & 1:2:1
3) 1:2:1 & 1:2:1 4) 1:1 & 1:1:1

58) In a cross in Drosophila, the heterozygous member with gray body (b+) and long wings (vg+) was crossed with the one with black body and vestigial wings. The progeny had the following ratio: grey vestigial-24; grey long- 126; black long -26; black vestigial-124;. What is the frequency of recombinants in the population ?
1) 15.8% 2) 16.7 %
3) 17.5 % 4) 14.5 %

59) According to Mendelism, which character is showing dominance ?
1) Terminal position of flower
2) Green color in seed coat
3) Wrinkled seeds
4) Green pod color

60) Hemophilia is more commonly seen in human males than in human females because
1) This disease is due to a Y-linked recessive mutation
2) This disease is due to a x-linked recessive mutation
3) This disease is due to a x-linked dominant mutation
4) A greater proportion of girls die in infancy

61) ABO blood group in humans are controlled by gene I. It has three alleles- IA, IB and I. Since there are three different alleles ,six different genotypes are possible . How many phenotypes can occur ?
1) Three 2) One 3) Four 4) Two

62) In Which one of the following combinations , 1-4, of the number of chromosomes is the present day hexaploid wheat correctly represented ?

Combination	1	2	3	4
Monosomic	21	7	21	41
Haploid	28	28	7	21
Nullisomic	42	40	42	40
Trisomic	43	42	43	43

63) Which one of the following triplet codes is correctly matched with its specificity for an amino acid in protein synthesis or as a start or stop codon ?
1) UCG-Start 2) UUU-Stop
3) UGU-Leusine 4) UAC-Tyrosine

64) The production of a human protein in bacteria by genetic engineering is possible because
1) Bacterial cell can carry out the RNA splicing reactions
2) The mechanism of gene regulation is identical in humans and bacteria
3) The human chromosome can replicate in bacterial cell
4) The genetic code is universal

65) During transcription , holoenzyme RNA polymerase binds to a DNA sequence and the DNA assumes a saddle-like structure at that point. What is that sequence called ?
1) CAAT box 2) GGTT box
3) AAAT box 4) TATA box

66) Which one of the following statement is true for protein synthesis (translation) ?
1) Amino acids are directly recognized by mRNA
2) The third base of the codon is less specific
3) Only one codon codes for an amino acid
4) Every tRNA molecule has more than one amino acid attachment site

67) Which one correctly describes homologous structures ?
1) Organs with anatomical similarities but performing different functions
2) Organs with anatomical similarities but performing same functions
3) Organs that have no function now but had an important function in ancestors
4) Organs appearing only in embryonic stage and disappearing later in the adult

68) Potato and sweet potato have edible parts that are
1) Homologous 2) Analogous
3) Recent introductions
4) Two species of the same genus

69) Which of the following is the correct sequence of events in the origin of new species according to Darwinism ?
1) Natural selection, variation & their inheritance , survival of fittest, struggle for existence , high rate of reproduction
2) High rate of reproduction ,constancy in number, struggle for existence, inheritable variations, survival of fittest natural selection
3) High rate of reproduction, variations, constancy in number, struggle for existence, survival of fittest
4) Variation, high rate of reproduction , constancy in number, struggle for existence, survival of fittest, natural selection

70) A prescription letter reads the following treatment advise – Metronidazole, Tinidazole, Emetine. Which amongst the following diseases is it dealing with ?
1) Dengue 2) Malaria
3) Amoebiasis 4) Pneumonia

71) Which of the following immunity is conferred by the transfer of immune products such as antibodies from an individual into a non-immune individual ?
1) Adaptive immunity
2) Specific immunity
3) Active immunity
4) Passive immunity

72) The use of cannabis products(bhang, charas,ganja,marijuana, and hashish)
1) Causes depression of brain activity and feeling of calmness
2) Alters thought , perception, and feelings
3) Suppresses brain function and relieves pain
4) Stimulates the nervous system and increases alertness and activity

73) Cybrid is a result of
1) Fusion of cytoplasm and nuclei of the two somatic cells
2) Fusion of cytoplasm of two somatic cells but the nuclei remain unfused
3) Fusion of cytoplasm of two somatic cells, but the nucleus of one cell persists and the nucleus of the second cell degenerates
4) Fusion of cytoplasm of two somatic cells, but one part of the nucleus of one cell fuses with the entire nucleus of the second cell

74) Which one of the following is an example of carrying out biological control of pests/diseases using microbes ?
1) Nucleo polyhedral virus against white rust in Brassica
2) Bt-cotton to increase cotton yield
3) Lady bird beetle against aphids in mustard
4) Trichoderma sp. against certain plant pathogens

75) The conventional method for naming restriction enzymes is followed. In case of Eco RI, the "R" indicates
1) Genus 2) Species
3) Name of the scientist 4) Strain

76) Restriction endonucleases are most widely used in recombinant DNA technology . They are obtained from
1) Bacteriophage 2) Bacterial cells
3) Plasmids 4) All prokaryotic cells

77) DNA fingerprinting refers to
1) Techniques used for the identification of fingerprints of individuals
2) Molecular analysis of profiles of DNA samples
3) Analysis of DNA samples using imprinting devices
4) Techniques used for molecular analysis of different specimens of DNA

78) Which of the following cry gene codes for the protein which can control the corn borer effectively ?
1) cry I Ac 2) cry II Ab
3) cry I A b 4) cry II Ac

79) Which of the following techniques is based upon the principle of antigen-antibody interaction ?
1) PCR 2) ELISA
3) Recombinant DNA technology
4) RNA interference

80) The capacity to blend with surroundings is called
1) Hibernation 2) Mimicry
3) Camouflage 4) Aestivation

81) The increased number & density of species in the region of ecotone is called
1) Edge effect
2) Sympatric speciation
3) Dominance 4) Abundance

82) The interaction between two living organisms of different species which is beneficial to both but is not obligatory because they can live without each other is known as
1) Proto-cooperation
2) Mutualism or symbiosis
3) Commensalism 4) Amensalism

83) Sacred groves are especially useful in
1) Generating environmental awareness
2) Preventing soil erosion
3) Year-round flow of water in rivers
4) Conserving rare and threatened species

84) The amount of living material & nutrients present in different trophic levels & soil at any given time are called, respectively
1) Standing state & standing crop
2) Standing crop & standing state
3) Standing state & standing quality
4) Biomass & standing crop

85) Which one of the following is not a functional unit of an ecosystem ?
1) Decomposition 2) Productivity
3) Stratification 4) Energy flow

86) Threats to biodiversity come from
1) Habitat loss
2) Over exploitation
3) Intensive agriculture
4) All of the above

87) Establishment of national parks and sanctuaries is a strategy for
1) Conservation of wildlife
2) Studying wildlife biology
3) Creating awareness about wildlife
4) Preventing wild animals entering villages

88) Greenhouse gases are
1) Absorbers of long-wave radiations from the earth
2) Transparent to both solar radiations and long-wave radiation from the earth
3) Absorbers of solar radiations for warming the atmosphere
4) Transparent to emissions from the earth for passage into outer space

Key

53) 1	54) 3	55) 4	56) 1	57) 3	58) 2
59) 4	60) 2	61) 3	62) 4	63) 4	64) 4
65) 4	66) 2	67) 1	68) 2	69) 2	70) 3
71) 4	72) 2	73) 3	74) 4	75) 4	76) 2
77) 2	78) 3	79) 2	80) 3	81) 1	82) 1
83) 4	84) 2	85) 3	86) 4	87) 1	88) 1

What is dimensional analysis?

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

Long Answer Questions

Continue from Dec 24th **Senior inter**

10) State basic postulates of Bohr's model of Hydrogen atom & hence derive an expression for the radius or orbit and the energy of orbital electron in a hydrogen action.

A) **BOHR'S POSTULATES: -**

→ Electron can revolve around the nucleus in certain orbits called stationery orbits. And the coulombs force of attraction between electron and positively charged nucleus provides necessary centripetal force $\frac{K(Ze)(e)}{r^2} = \frac{mv^2}{r}$

→ The angular momentum of the electron is equal to integral multiple of $\frac{h}{2\pi}$ i.e., mvr = $\frac{nh}{2\pi}$, where n – 1, 2, 3, ... principle quantum numbers.

→ Electrons in the stationary orbits have a definite amount of energy which equals to the total energy of the electron in that orbit. So, they revolve without radiating energy

→ Energy is radiated or absorbed when an electron jumps from one stationery orbit to another stationery orbit. This energy is equal to the energy difference between these two orbits and emitted or absorbed as one quantum of radiation of frequency (v) given by planck's equation

$E_2 - E_1 = h\nu \Rightarrow E_2 - E_1 = h\nu = \frac{hc}{\lambda}$

This frequency is called Bohr's frequency condition or Bohr's frequency

RADIUS OF BOHR'S ORBIT: When mass of the nucleus is large compared to revolving electron then electron revolues around the nucleus in circular orbit. According to first postulate $\frac{K(Ze)(e)}{r^2} = \frac{mV^2}{r}$ -------- ①

According to 2[nd] postulate $mvr = \frac{nh}{2\pi} (OR)\ V = \frac{NH}{2\pi MR}$ — ②

After solving equations r= $\frac{n^2h^2}{4\pi^2KZe^2m}$

For nth orbit $r_n = \left[\frac{n^2}{4\pi^2Kme^2}\right]\frac{n^2}{z}$ ---------- ③

→ For hydrogen atom z = 1, radius of the 1[st] orbit
$r_1 = 0.529 \times 10^{-10}$ m ≅ 0.53 A^0

This value is called Bohr's radius & orbit is called Bohr's orbit

→ In general radius of n[th] orbit of a hydrogen like atom is given by $r_n = 0.53 \times \frac{n^2}{z} A^0$

ENERGY OF ELECTRON IN THE ORBIT: The kinetic energy of electron revolving round the nucleus in n[th] orbit is given by

$K_n = \frac{1}{2}mv^2 = \frac{2\pi^2K^2e^4m}{n^2}\cdot\frac{z^2}{n^2}$ -------- ④ $\therefore K_n \alpha \frac{z^2}{n^2}$

→ If the reference level is at infinite then electrostatic P.E. is given by $U_n = \frac{-K(Ze)(e)}{r_n} = -Ke^2\left[\frac{4\pi^2KMZe^2}{n^2h^2}\right]$

$\therefore U_n = \frac{-4\pi^2K^2e^2M}{h^2}\left(\frac{z^2}{n^2}\right)$ ----- ⑤

Total energy of the $E_n = K_n + U_n = \frac{-2\pi^2K^2mz^2e^4}{n^2h^2}$ in the n[th] orbit En = $\frac{-2\pi^2K^2e^4m}{n^2}\left(\frac{z^2}{n^2}\right)$ ....⑥

Above equation can be simplified as $En = -13.6\frac{z^2}{n^2}ev$


→ When -13.6 ev in the T.E. of the e- in the ground state of an Hydrogen atom

∴ P.E. : K.E.: T.E = - 2:1:-1.

11) Explain the principle and working of a nuclear reactor with the help of a diagram

A) **NUCLEAR REACTOR: -** A nuclear reactor is a device in which nuclear fission can be carried out through sustained & a controlled chain reaction. By making use of Uranium as a fuel, the products such as neutrons, Radio isotopes & heat energy are produced.

Construction: A nuclear reactor consists of thick blocks of carbon surrounded by thick absorbing walls of concrete as in fig



→ The other parts of the nuclear reactor are as follows

1) **Nuclear Fuel: -** The fissionable material used in the reactor is called nuclear fuel. The nuclear fuels used are natural Uranium, enriched uranium platinum U – 233

2) **Moderator:** Moderators are used to slow down the fast moving neutrons those participate in fission process. Heavy water, graphite are used as moderators.

3) **Control Rods: -** Control rods absorb the neutrons and control the chain reaction. Cadmium & boron are used as control rods.

4) **Coolant:** -The heat generated in fuel elements is removed by using suitable coolant to flow around them. The coolants used are water, molten sodium etc.

5) **Protective Shield: -** Nuclear radiations are harmful for human body. To protect from these radiations thick walls of cement, concrete & lead is provided around the reactor. This is called shielding.

Working of Reactor: - Uranium fuel rods are placed in the aluminum cylinders which are separated by some distance. The graphite moderator is placed in between the fuel cylinder. When a few ^{235}U nuclei undergo fission, fast neutrons are liberated. These neutrons pass through graphite moderator, it slows down the fast moving neutrons. These are captured by U^{235} to carry out chain reaction the heat generated is used for heating water & produce steam. This steam is made to rotate turbines and generate electricity

Uses:

i) To generate electric power

ii) To produce nuclear fuel plutonium – 239 & other Radioactive materials

INTER SPECIAL PHYSICS

12) What is radioactivity? State the law of radioactive decay, show that radioactive decay is exponential in nature.

A) **Radio – Activity: -** It is a nuclear phenomenon in which an unstable nucleus disintegrate spontaneously by emitting α, β, γ rays is called Radio – activity.

Law of Radioactivity Decay: -

The no of nuclei decaying per unit time at any instant is directly proportional to the number of nuclei (N) present at that instant & is independent of the external physical conditions like temperature, pressure, chemical composition etc.

Explanation: -

→ Let N be the number of radioactive atoms present at a time t & N_0 is the initial no of radioactive nuclei

→ Let d_N atoms disintegrates in time dt according to the law of radioactive decay $\frac{dN}{dt} \alpha N \Rightarrow \frac{dN}{dt} = -\lambda N$ —— ①

Where λ - proportionality constant & is called decay constant (or) disintegration constant

→ -ve sign indicates that as time increased N decreases

$\frac{dN}{N} = -\lambda dt$ I.O.B.S

$Log_e N = -\lambda t + C$, C – constant of integration


At time t = 0, N = N_0

We get $log_e N_0 = e$

$log_e N = -\lambda t + log_e N_0$

$log_e N - log_e N_0 = -\lambda t$

$log_e\left(\frac{N}{N_0}\right) = -\lambda t$ ∴ $N = N_0\, e^{-\lambda t}$



→ Above equation is known as the decay law. It is an exponential law

Very Short Answers

1. PHYSICAL WORLD **Junior inter**

1) What is Physics?

A) i) Physics deals with the study of the basis laws of nature and their manifestation in different phenomena

ii) The basic laws of physics are universal and apply in widely different context and conditions

2) What is discovery of C.V. Raman?

A) Sir C.V. Raman discovered Raman effect scattering of light by molecules is known as Raman effect

3) Which of the following has symmetry

a) Acceleration due to gravity (b) law of gravitation

A) a) Acceleration due to gravity is symmetry

b) Law of gravitation is symmetry

4) What is contribution of S. Chadra Sekhar to Physics?

A) Chadra Sekhar limit structure and evolution of stars i.e. Chadra sekhar limt = 1.4 times of mass of sun

5) What are the fundamental forces in nature?

A) They are four fundamental forces in nature

1) The Gravitational force
2) The Electromagnetic force
3) The strong nuclear force and
4) The weak nuclear force

2. UNITS AND MEASUREMENTS

1) Distinguish between Accuracy and Precision?

A)

Accuracy	Precision
1) The degree of closeness of a measured value to its true value is accuracy	1) The degree of closeness among several measured value is precision
2) It depends on the errors	2) Precision depends on the least count of the measuring instrument

2) What are the different types of errors that can occur in a measurement?

A) Mainly they are three types of errors

1) Systematic errors
2) Random errors 3) Gross erros

3) Distinguish between fundamental units and derived units?

A) Fundamental units: - The units of the fundamental physical quantities are called "Fundamental units".

Ex: - Meter, Kilogram, Second etc

4) Express unified atomic mass unit in Kg?

A) 1 unified atomic mass unit = 1 amu = $\frac{1}{12}$ of the mass of carbon 12 atom. 1 amu = 1.66 x 10^{-27} Kg.

5) What is dimensional analysis?

A) The analysis in which a physical quantity is represented as mathematical powers of fundamental physical quantities is called the dimensional analysis

Ex: - [Force] = mLT^{-2}

6) The velocity of a body is given by V = At^2 + Bt + C if V and t are expressed in SI, what are the units of A, B and C ?

A) Here V = At^2 + Bt + C according to principle of Homogeneity

$[V] = [At^2] = [Bt] = [C]$

$[V] = [At^2] \Rightarrow LT^{-1}$

$LT^{-1} = [A].T^2 \Rightarrow [A] = LT^{-3}$

So, unit of A is ms^{-3} similarly

And [V] = [C] ⇒ [C] = LT^{-1} so unit of C is ms^{-1}

7) State the number of significant figures in the following

a) 6729 b) 0.024 c) 0.08240 d) 6.032 e) 4.57 x 10^8

A) a) 6729 contains four significant figures

b) 0.024 contains only two significant figures

c) 0.08240 contains four significant figures

d) 6.032 contains four significant figures

e) 4.57 x 10^8 contains three significant figures

8) How can systematic errors be minimized or eliminated?

A) By improving experimental techniques, selecting better instruments

9) The error in measurement of radius of a sphere is 1% What is the error in the measurement of volume?

A) Given

Volume of sphere

$(V) = \frac{4}{3}\pi r^3$ i.e $v \propto r^3$

$\Rightarrow \frac{\Delta v}{v} = 3\left(\frac{\Delta r}{r}\right)$

$\therefore \frac{\Delta v}{v}\times100 = 3\left(\frac{\Delta r}{r}\times100\right)$

$\Rightarrow \frac{\Delta v}{v}\times100 = 3(1\%)$

$\Rightarrow \frac{\Delta v}{v}\times100 = 3\%$

10) The parentage error in the mass and speed are 2% and 3% respectively. What is the maximum error in kinetic energy calculate using these quantities.

A) Given:-

$\frac{\Delta m}{m}\times100 = 2\%$

$\frac{\Delta v}{v}\times100 = 3\%$

But K.E = $\frac{1}{2}mv^2$

i.e, K.E $\alpha\ mv^2$

$\Rightarrow \frac{\Delta KE}{KE}\times100$

$\Rightarrow \frac{\Delta m}{m}\times100 + 2\frac{\Delta v}{v}\times100$

3. MOTION IN A STRAIGHT LINE

1) The states of motion are relative explain?

A) Motion is relative a person standing in a moving bus is at rest with respect to bus and is in motion with respect to observer.

2) How is the average velocity different from instantaneous velocity?

A) Average velocity is defined as the ratio of total displacement to the total time.

Velocity of a particle at a particular instant of time is known as instantaneous velocity.

Incase of uniform motion instantaneous velocity = average velocity

3) Give an example where the velocity of an object is zero but the acceleration is not zero?

A) For a body vertically projected, it reaches maximum height velocity v = 0, acceleration due to gravity 'g' acts on it.

4) A vehicle travels half the distance 'L' with speed v_1 and the other half with speed v_2 . what is the average velocity?

A) Average speed = $\frac{\text{Total distance}}{\text{Total time}}$

$s_1 = \frac{L}{2}; t_1 = \frac{L}{2v_1}$

$s_2 = \frac{L}{2}; t_2 = \frac{L}{2v_2}$

P. Sreenivas
Physics Sr.Faculty,
Hyderabad
9700724464



$(V) = \frac{\frac{L}{2}+\frac{L}{2}}{\frac{L}{2v_1}+\frac{L}{2v_2}} = \frac{2\frac{L}{2}}{\frac{L}{2}\left[\frac{1}{v_1}+\frac{1}{v_2}\right]}$

$|v| = \frac{2}{\frac{v_1+v_2}{v_1v_2}}$

$\boxed{[v] = \frac{2v_1v_2}{v_1+v_2}}$

4. MOTION IN A PLANE

1) The vertical component of a vector is equal to its horizontal component. What is the angle made by the vector with x-axis?

A) Let the vector is $\bar{A}$

Vertical component of $\bar{A}$ = A sinθ

Horizontal component of $\bar{A}$ = A cosθ

When θ is the angle with x -axis

Given A sinθ = A cos θ

$\Rightarrow \frac{\sin\theta}{\cos\theta} = 1 \Rightarrow Tan\theta = 1$

$\therefore \boxed{\theta = 45}$

2) A vector $\bar{v}$ makes an angle with the horizontal the vector is rotated through an angle α. Does this rotation change the vector $\bar{v}$?

A) Magnitude remains constant direction changes for any value of α other than 2Tv, 4Tv, 6Tv......

3) Two forces of magnitude 3 units and 5 units acts at 60° with each other what is the magnitude of their resultant?

A) Given $|P| = 3$ $|\bar{Q}| = 5, Q = 60^0$

Magnitude of resultant

R = $\sqrt{P^2+Q^2+2PQ\cos\theta}$


R = $\sqrt{3^2+5^2+2.3.5\cos60}$

R = ≠ units

4) $\bar{A} = i + j$ what is the angle between the vectors and x - axis

A) $\bar{A} = i + j$

If α is the angle made with x - axis



Tanα = $\frac{AY}{AX}$ = 1 $\boxed{\alpha = 45^0}$

5) If $\bar{P} = 2i + 4j + 14K$ and $\bar{Q} = 4i + 4j + 10K$. Find the magnitude of $\bar{P} + \bar{Q}$?

A) $\bar{P} + \bar{Q} = (2+4)i + (4+4)j + (10+14)K$

$\bar{P} + \bar{Q} = 6i + 8j + 24K$

Magnitude of P + Q = $|\bar{P} + \bar{Q}|$

= $\sqrt{36+64+576}$

= $\sqrt{676}$

= 26 units

6) Can vector of magnitude zero have non zero components?

A) A vector of magnitude zero cannot have non zero components magnitude of a vector is,

If $\bar{a} = axi + ayj + az\bar{K}$ then its magnitude is

$a = \sqrt{a^2x + a^2y + a^2z}$ Here $a = 0$ only when $ax = 0, ay = 0, az = 0$

7) What is the acceleration of a projectile at the top of its trajectory ?

A) Acceleration of a projectile at the top of its trajectory is equal to acceleration due to gravity (g) .

8) When two right angled vectors of magnitude 7 units and 24 units combine, what is the magnitude of their resultant?

A) Let $|\bar{P}| = 7$ $|\bar{Q}| = 24$

Given , angle between $\bar{P}$ and $\bar{Q}$, $\theta = 90^0$

Magnitude of their resultant,

R = $\sqrt{P^2+Q^2+2PQ\cos\theta}$

R = $\sqrt{7^2+24^2+2\cdot7\cdot24\cos90^0}$

R = $\sqrt{625}$

R = 25 units

రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే

- సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- జోనల్‌స్థాయి కార్యకర్తల శిక్షణలో ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి



జోనల్ కార్యకర్తల శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొహెడ, ఉమర్‌ఖాన్‌గూడ, అనాజ్‌పూర్, గండిచెరువు, లష్కర్‌గూడ, మజీద్‌పూర్, బాటసింగారం గ్రామాల టీఆర్‌ఎస్ కార్యకర్తలకు బాటసింగారంలోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన జోనల్ కార్యకర్తల శిక్షణా శిబిరానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యకర్తలనుద్దేశించి ఆయన మాట్లాడారు. టీఆర్‌ఎస్ పార్టీ అభివృద్ధి కోసం ప్రతీ కార్యకర్త, నాయకుడు అంకిత భావంతో పని చేయాలన్నారు. రాబోయే రోజుల్లో కార్యకర్తలు ప్రజా ప్రతినిధులుగా ఎదుగడానికి గ్రామస్థాయిలో శక్తివంచలేకుండా శ్రమించాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు. సమైక్య రాష్ట్రంలో ఏ గ్రామం అభివద్ధికి నోచుకోక వెనుకబడిపోయాయన్నారు. టీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి గ్రామానికీ ప్రభుత్వం నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మూడున్నర సంవత్సరాల్లో ప్రభుత్వ సహకారంతో రూ.861 కోట్లు ఖర్చుచేసి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు యన తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో అర్హులందరికీ అందేలా ప్రతీ కార్యకర్త కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎనికల్లో పార్టీ కార్యరక్తలు సమిష్టిగా ఉండి అన్ని గ్రామాల్లో టీఆర్‌ఎస్ జెండా ఎగరవేయాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా, ఆర్థికంగా, కుటుంబ పరంగా, రాజకీయంగా ఎదగాలని సూచించారు. టీఆర్‌ఎస్ పార్టీ పటిష్టతకు పనిచేస్తున్న ప్రతీ కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. అంతకు ముందు మూడు గంటల పాటు కార్యకర్తలకు వ్యక్తిత్వ వికాస నిపుణులు ఆనంద్, కుటుంబ వికాస నిపుణురాలు కవిత శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ గుండ్లపల్లి హరితగౌడ్, ఇబ్రహీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాధ్యక్ష, కార్యదర్శులు కొత్త కిషన్‌గౌడ్, కందాళ బలదేవరెడ్డి, సర్పంచ్ నోముల జయశ్రీ, ఉపసర్పంచ్ జక్కుల ఆంజనేయులు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కోట రాంరెడ్డి, నాయకులు బబ్బూరి దేవేందర్‌గౌడ్, సందుల బాల్‌రాజ్‌గౌడ్, నోముల జగదీశ్వర్, కోట వెంకట్‌రెడ్డి, పట్భాచారి, జంగయ్య, వెంకటేశ్‌యాదవ్, జంగయ్యయాదవ్, శేఖర్‌కురుమ, బాలయ్య, రవీందర్, కందుకూరి మల్లారెడ్డి, కర్రె తిరుమల్‌రెడ్డి, ఒంటెద్దు మల్లేశ్, ఎర్రవెల్లి ఉమాకాంత్, పన్నీరు రాజేశ్, తాటిపల్లి నవీన్‌గౌడ్, రాజారాంచారి, ధన్‌సాగర్‌రెడ్డి, మహారాజ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై అవగాహన పెంచుకోవాలి : చైర్‌పర్సన్



ర్యాలీలో పాల్గొన్న చైర్‌పర్సన్ ధనలక్ష్మి తదితరులు

పెద్దఅంబర్‌పేట: పారిశుధ్యం, బహిరంగ మల,మూత్ర విసర్జనల ద్వారా కలిగే అనార్థాలపై ప్రతి విద్యార్థి అవగాహన పెంచుకోవాలని నగర పంచాయతీ చైర్‌పర్సన్ ధనలక్ష్మి అన్నారు. శుక్రవారం నగర పంచాయతీ పరిధిలోని పసుమాములలో స్థానిక విద్యార్థులతో స్వచ్ఛ సర్వేక్షణ్ 2018పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. తడి, పొడి చెత్త వేరు చేయుట, మొక్కలు నాటడం వంటి అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ జగన్, ప్రజాప్రతినిధులు కృష్ణారెడ్డి, గౌని భాస్కర్‌గౌడ్, పాడి జంగయ్య, నాయకులు బలరాం పాల్గొన్నారు.



మంచాలలో శుక్రవారం పీఆర్టీయూ తెలంగాణ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఎంపీడీఓ నాగమణి, ఎంఈఓ రఘుకుమార్, ఈఓపీఆర్డీ మధుసూదనాచారి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రాజిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, రవీందర్, అనురాధ, ప్రియదర్శిని, లక్ష్మీపాల్గొన్నారు. – మంచాల

సీఐకి సన్మానం



సీఐ కృష్ణంరాజును సన్మానిస్తున్న టీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు గణేశ్ తదితరులు

ఆదిబట్ల: ఆదిబట్ల ఎస్ఐగా పనిచేసి సీఐగా ఉద్యోగోన్నతి పొందిన లిక్కి కృష్ణంరాజును టీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు నాయినంపల్లి గణేశ్ శుక్రవారం ఆదిబట్ల పోలిస్‌స్టేషన్‌లో సన్మానించారు. ఈ సందర్భంగా గణేశ్ మాట్లాడుతూ... ఫ్రెండ్లీ పోలీస్ నినాదంతో పోలీసులు ప్రజలకు దగ్గరయ్యారని చెప్పారు. పోలీసు వ్యవస్థలో తెలంగాణ ప్రభుత్వం అనేక మార్పులు తీసుకుచ్చిందన్నారు. ఒకప్పుడు ప్రజలు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాలంటేనే భయపడే వారని, తెలంగాణ ప్రభుత్వంలో ప్రజలు స్వేచ్ఛగా స్టేషన్‌కు వెళ్లి తమ సమస్యలు చెప్పుకని న్యాయం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఎస్ఐగా నిజాయితీగా వ్యవహరించి ప్రజల పక్షన నిలిచిన కృష్ణంరాజు సీఐగా ఉద్యోగోన్నతి పొందడం సంతోషకరమని చెప్పారు. కార్యక్రమంలో సీఐ గోవిందారెడ్డి, ఎస్ఐ శ్రీకాంత్ పాల్గొన్నారు.

పన్నులు వసూలు చేయాలి : ఈఓఆర్డీ శంకర్‌నాయక్

ఆదిబట్ల: ఇబ్రహీంపట్నం మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఆస్తి పన్నులు, ఇతర బకాయిలు వెంటనే వసూళ్లు చేయాలని ఈఓర్డీ శంకర్‌నాయక్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వసూలు చేసిన పన్నుల వివరాలను రోజూ ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. ప్రతి రోజు పంచాయితీ కార్యదర్శులు తమ పరిధిలోని బిల్ కలెక్టర్లు, కారోబార్లు, సిబ్బందిని వెంట పెట్టుకుని పన్నులను వసూలు చేయాలని సూచించారు. వసూలు వివరాలను సాయంత్రం నాలుగు గంటల వరకు పంచాయతీ కార్యదర్శులు తెలిపితే తాను డీపీఓకు నివేదిక పంపిస్తామని తెలిపారు. గ్రామ పంచాయతీలో అక్రమ నిర్మాణాలు, అక్రమ లేఔట్లను గుర్తించి వాటిని కూల్చి వేయాలని ఆయన ఆదేశించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం చేసే పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లపై కటిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేటి నుంచి ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

ఇబ్రహీంపట్నంరూరల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆధ్వర్యంలో ఉప్పరిగూడ, శేరిగూడ గ్రామాల్లో శనివారం నుంచి ఈనెల 12 వరకు ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఏ కేశవరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. క్యాంప్‌లో భాగంగా గ్రామాల్లో కళాశాల విద్యార్థులచే పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు గ్రామస్తులకు పలు కార్యక్రమాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను చాటుకోవాలి

- ఎంకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నంరూరల్: గ్రామీణ క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకోవడాని ఎంకేఆర్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న క్రీడలు ఒక వేదికలాంటివని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఎంకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడలను శుక్రవారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది నైపుణ్యంగల క్రీడాకారులున్నారని వారి ప్రతిభను ప్రదర్శించుకోవడానికి అవకాశం లభించక మరుగున పడ్డారని అన్నారు. అలాంటి క్రీడాకారులకు ఎంకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 15 రోజుల పాటు క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడల్లో నియోజకవర్గం నుంచి సుమారు వెయ్యిమంది క్రీడాకారులు పాల్గొనడానికి ముందుకొచ్చారని అన్నారు. వీరంతా తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి రాణిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఫౌండేషన్ చైర్మన్ మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, కార్యదర్శి జెర్కోని రాజు, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, నగరపంచాయతీ వైస్‌చైర్మన్ సుల్తాన్, కౌన్సిలర్ టేకుల రాంరెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు రఘుపతి, బీంరావు, ఫౌండేషన్ సభ్యులు శేఖర్, జానిపాషా, జలందర్‌నాయక్, భగీరథ్, సతీశ్‌నాయక్, దేవేందర్ పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో ముగుల పోటీలు



పోటీల్లో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

ఇబ్రహీంపట్నంరూరల్ : మండల కేంద్రంలోని వివేకానంద జూనియర్ కళాశాల ఆవరణలో రంగోలి, వ్యాసరచన పోటీలను శుక్రవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా నాయకుడు బూర దిలీప్‌గౌడ్ మాట్లాడుతూ.. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ముందుగా రంగోలి, వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఆంధ్రాబ్యాంకు మేనేజర్ ఉదయ్ లక్ష్మి, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గునుకుల మల్లేశ్, భాగ్‌కన్వీనర్ బీరప్ప, వివేకానంద, విద్యాంజలి కళాశాల ప్రధానోపాధ్యాలు అనిత, కిరణ్, ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎంపీపీ జ్యోతి

- సాఫీగా యాచారం సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ ఉష, పక్కన ఎంపీపీ జ్యోతి

యాచారం: మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ జ్యోతినాయక్ అధ్యక్షతన సాఫీగా కొనసాగింది. సరైన సమయానికి సభ్యులు రాకపోవడంతో సమావేశం గంటన్నర ఆలస్యంగా ప్రారంభమైంది. సమావేంలో వ్యవసాయం, ఉద్యానవనం, విద్య, వైద్యం, పశుపోషణ, ఉపాధి, నీటిసరఫరా, సమగ్ర శిశు అభివృద్ధి అంశాలపై చర్చించారు. రోడ్డు భవనాలు, సాంఘిక కార్యక్రమాలు, సామాజిక అడవులు, మద్యపాన నిషేధం, సాక్షరభారత్ అంశాలపై చర్చ అంతంతమాత్రంగానే కొనసాగింది. సమావేశానికి జడ్పీటీసీ రమేశ్‌గౌడ్‌తోపాటు పలువురు అధికారులు గైర్హాజరయ్యారు. మండలంలో రూ.6.50వేల గడ్డిమొక్కలను రైతులకు పంపిణీ చేసినట్లు క్షేత్రస్థాయి అధికారి యాదగిరి తెలిపారు. ఈనెల 20న ఆరులక్షల టమాట విత్తనాలను రైతులకు అందజేస్తామని కావాల్సిన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 50శాతం రాయితీతో టమాట ట్రే బాక్సులను అందజేస్తామన్నారు. ఆకుకూరల పెంపకంపై రాయితీతో కూడిన మైక్రో స్పింకర్లను అందజేస్తామని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం తెలంగాణ సోనామసూరి పంటకు తెగుళ్లువచ్చి నష్టపోయినట్లు తాడిపర్తి ఎంపీటీసీ వెంకటమ్మ, వ్యవసాయాధికారి సందీప్ దృష్టికి తీసుకెళ్లారు. పంట పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని అధికారి తెలిపారు. మండలంలోని భూములు పత్తిపంటకు అనుకూలం కాదని వ్యవసాయ పంటలను మాత్రమే వేయాలని ఆయన కోరారు. ఫసల్‌బీమాయోజన పథకాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలాన్నారు. మిషన్‌భగీరథ పనులు ఎక్కడికక్కడే గోతులు తవ్వి పైపులైన్లు వదిలిపెట్టారని కొన్ని పైపులను దొంగలు ఎత్తుకెళ్తున్నారని గడ్డమల్లాయగూడ సర్పంచ్ మల్లేశ్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రవంతి దృష్టికి తీసుకెళ్లారు. 5 నుంచి 9వ తరగతి చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ ఉష సభ్యులకు సూచించారు. రేషన్, ఓటర్‌కార్డులు అందరికీ అందేలా చూడాలని సభ్యులు తహసీల్దార్ పద్మనాభరావును కోరారు. గాలికుంటు వ్యాధి నివారణపై ప్రచారం కరువైందని, పాడిరైతులకు అవగాహన సైతం లేదని చౌదర్‌పల్లి సర్పంచ్ నర్సింహ వెటర్నరి అధికారి విజయ్‌కుమార్‌రెడ్డిని ప్రశ్నించారు. ఉపాధిహామీ పనులను వేగవంతం చేసి ప్రతి ఒక్కరికీ పని కల్పించేలా కృషిచేయాలని ఏపీఓ శ్రీనివాస్‌ను ఎంపీటీసీ సభ్యులు కోరారు. తక్కళ్లపల్లి, నందివనపర్తి, గున్‌గల్, మంతన్‌గౌరెల్లి, కుర్మిద్ద తండా అంగన్‌వాడి కేంద్రాల్లో ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని అర్హత కలిగిన వారు దరఖాస్తులు చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సూచించారు. ఇందిరాక్రాంతి పథకం పనితీరును మెరుగుపర్చుకోవాలని, అవకతవకలు చోటు చేసుకోకుండా చూడాలని సర్పంచ్‌లు సంబంధిత అధికారలకు సూచించారు. అనంతరం ఎంపీపీ జ్యోతినాయక్ మాట్లాడుతూ.. మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కృషిచేస్తుందని ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ పద్మనాభరావు, వైస్‌ఎంపీపీ రామకృష్ణయాదవ్, ఎంపీడీఓ ఉష, ఈఓపీఆర్డీ శంకర్‌నాయక్, వ్యవసాయాధికారి సందీప్‌కుమార్‌తోపాటు వివిధ శాఖల అధికారులు ఎంపీటీసీలు శ్రీశైలం, యాదగిరి, కృష్ణమూర్తి, సందాని, మల్లేశ్, జంగమ్మ, వెంకటమ్మ, షాహిన్, మాధవి, భాగ్యమ్మ, రజిత, సర్పంచ్‌లు మల్లికార్జున్, అరుణమ్మ, మల్లేశ్, కృష్ణ, జంగమ్మ, సత్యపాల్, నర్సింహ, పద్మమ్మ, శోభ, భవాని, విజయ పాల్గొన్నారు.

చేవెళ్ల

రోడ్డు ప్రమాద మృతులకు మంత్రి మహేందర్‌రెడ్డి నివాళి

అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య



సర్దార్‌నగర్‌లో పూర్ణచందర్‌రావు చితిపై పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య, పక్కన ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అవినాశ్‌రెడ్డి



సంకెపల్లిగూడలో మాధవరెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి

షాబాద్ : శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన టీఆర్ఎస్ నాయకులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి శుక్రవారం నివాళులర్పించారు. మండలంలోని సంకెపల్లిగూడ గ్రామానికి చెందిన కాల్వ మాధవరెడ్డి, సర్దార్‌నగర్‌కు చెందిన మలిపెద్ది పూర్ణచందర్‌రావు మృతదేహాలపై శుక్రవారం ఉదయం ఎమ్మెల్సీ పట్నం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, సహకార సంఘం చైర్మన్ పట్నం అవినాష్ రెడ్డిలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకునేలా కృషి చేస్తామని అన్నారు. సాయంత్రం నిర్వహించిన అంత్యక్రియల్లో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పాల్గొన్నారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ పట్నంశెట్టి జ్యోతి, జడ్పీటీసీ జడల లక్ష్మి, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శేరిగూడెం వెంకటయ్య, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింగ్‌రావు, నాయకులు మధుసూదన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఎంఏ మతీన్, వెంకట్‌యాదవ్, మదన్‌గుప్తా తదితరులు ఉన్నారు.

నేడు పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా సర్వసభ్య సమావేశం

చేవెళ్ల, నమస్తే తెలంగాణ : పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా సర్వసభ్య సమావేశాన్ని శనివారం ఉదయం 11గంటలకు నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు సంఘం కోశాధికారి కె.వెంకటరమణ తెలిపారు. చేవెళ్లలో శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ సమావేశానికి టీపీఎస్ఏ రాష్ట్ర కమిటీ సభ్యులు రానున్నట్లు వెల్లడించారు. సమావేశంలో సంఘం జిల్లా నూతన కమిటీ ఏర్పాటు, ప్రమోషన్స్, కార్యదర్శుల సమస్యలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

7, 8 తేదీల్లో కుమ్మరిగూడలో వాలీబాల్ జిల్లాస్థాయి పోటీలు

షాబాద్ : మండలంలోని కుమ్మరిగూడ గ్రామంలో ఈ నెల 7, 8 తేదీల్లో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పెద్దేటి హరీశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో పెద్దేటి లక్ష్మీనారాయణ స్మారకార్థం కుమ్మరిగూడ అంగన్‌వాడీ గ్రౌండ్‌లో 7, 8 తేదీల్లో వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎంట్రీ ఫీజు రూ.500 ఉంటుందని, విజేతలకు మొదటి బహుమతి రూ.7వేలు, రెండో బహుమతి రూ.3500 ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 9912341176/ 9010567248 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

7న ప్రొద్దటూరులో మల్లన్న కల్యాణోత్సవం

శంకర్‌పల్లి రూరల్ : మండలంలోని ప్రొద్దటూరు గ్రామంలో ఈ నెల 7న మల్లన్న, భ్రమరాంబ, కేతమ్మ కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 12:45 గంటలకు ఒగ్గు బృందం ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

10న మండల సర్వసభ్య సమావేశం

షాబాద్ : ఈ నెల 10న షాబాద్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ పద్మావతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 11గంటలకు మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపీపీ పట్నంశెట్టి జ్యోతి అధ్యక్షతన సమావేశం జరుగనున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ పట్నం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, జడ్పీటీసీ జడల లక్ష్మి, సహకార సంఘం అధ్యక్షుడు పట్నం అవినాష్‌రెడ్డి, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శేరిగూడెం వెంకటయ్య, హాజరవుతున్నట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులు పూర్తి నివేదికలు తయారు చేసుకుని సకాలంలో హాజరు కావాలని సూచించారు.

ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం

షాబాద్ : మండలంలోని కక్కులూర్ గ్రామంలో శుక్రవారం ముదిరాజ్ సంఘం సమావేశం ఏర్పాటు చేశారు. ముదిరాజ్‌లంతా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని గ్రామ సర్పంచ్ కావలి యాదగిరి ఈ సందర్భంగా అన్నారు. అనంతరం సంఘం గ్రామ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కావలి శ్రీశైలంముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్, సలహాదారులుగా శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులుగా కృష్ణ, అంజయ్య, లింగం, ఉపాధ్యక్షులుగా అంజయ్య, ఆశన్న, దేవయ్య, రమేశ్, సహాయ కార్యదర్శులుగా శేఖర్, యాదగిరి, శ్రీశైలం, మల్లేశ్, రమేశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మల్లేశ్, శ్రీశైలం, రమేశ్, వెంకటరమణ, సలహాదారులుగా రాంచంద్రయ్య, సాయిలు, చంద్రయ్య, యాదగిరి ఎన్నికయ్యారు.

సీపీఐ మండల కమిటీ సమావేశం

చేవెళ్ల, నమస్తే తెలంగాణ : స్థానిక సీపీఐ కార్యాలయంలో శుక్రవారం పార్టీ మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామస్వామి మాట్లాడుతూ పేదల బతుకుల్లో వెలుగులు నింపేది ఎర్రజెండా అన్నారు. సత్తిరెడ్డి, శివయ్య, బాలయ్య, అంజయ్య, రాంరెడ్డి, మల్లేశ్, సుభాన్‌రెడ్డి, మక్బుల్, మంజుల పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

షాబాద్ : పశువులకు గాలికుంటు నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ కార్తీక్ అన్నారు. మండలంలోని నాగరగూడ, సంకెపల్లిగూడ, బోడంపహాడ్, లింగారెడ్డిగూడ, ఉబ్బగుంట తదితర గ్రామాల్లో శుక్రవారం పశువులకు గాలికుంటు నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున పాడి పశువుల పెంపకందారులు తమ పశువులకు తప్పకుండా టీకాలు వేయించాలన్నారు. మూడు నెలలు దాటిన దూడలకు కూడా టీకాలు వేయించాలని సూచించారు. ఏడాదిలో రెండు విడతలుగా గాలికుంటు నివారణ టీకాలు వేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది సంపత్, శ్రీను, విజయ్, కిష్టయ్య, లతీఫ్ తదితరులు ఉన్నారు.



బర్రెకు టీకా వేస్తున్న పశు వైద్య సిబ్బంది

న్యాలట సర్పంచ్ శ్రీశైలానికి ఎమ్మెల్యే పరామర్శ

చేవెళ్ల, నమస్తే తెలంగాణ : మండలంలోని న్యాలట గ్రామ సర్పంచ్ శ్రీశైలం తండ్రి డీలర్ జంగయ్య (70) అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతిచెందారు. విషయం తెలుసుకున్నఎమ్మెల్యే కాలె యాదయ్య, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పెద్దోళ్ల ప్రభాకర్, మీర్జగూడ సర్పంచ్ యాదయ్య, మాజీ ఎంపీటీసీ ఎల్లయ్య, మాజీ సర్పంచ్‌లు బాలయ్య, బుచ్చయ్య తదితరులు జంగయ్యకు నివాళులర్పించారు. శ్రీశైలంను పరామర్శించి ఓదార్చారు.



శ్రీశైలం కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

విద్యార్థులు బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలి



శంకర్‌పల్లిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఐడీ కార్డులు అందజేస్తున్న సర్పంచ్ శ్రీధర్

శంకర్‌పల్లి : విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదిగి వృద్ధిలోకి రావాలని శంకర్‌పల్లి గ్రామ సర్పంచ్ బి.శ్రీధర్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు శుక్రవారం ఐడీ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం పాఠశాలల బలోపేతానికి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని, కస్తూర్బా పాఠశాలల విద్యార్థినులకు పౌష్టికాహారం అందించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వి.వాసుదేవ్ కన్నా, ఉపాధ్యక్షుడు దుర్గాప్రసాద్, వార్డు సభ్యుడు బి.మధు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దవేడుకు అదనపు బస్సులు నడుపాలని వినతి

షాబాద్ : మండలంలోని పెద్దవేడు గ్రామానికి అదనపు బస్సులు నడుపాలని టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో మహేశ్వరం ఆర్టీసీ డిపో మేనేజర్ రవీందర్‌కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంషాబాద్ నుంచి షాబాద్‌కు వెళ్లే మహేశ్వరం డిపో బస్సును పెద్దవేడు మీదుగా నడుపాలని కోరారు. దీనికి స్పందించిన డీఎం ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా బస్సులు వేసేందుకు కృషి చేస్తామన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో గ్రామస్తులు సూర్యకాంత్ రెడ్డి, మహేందర్, నరేశ్‌యాదవ్ తదితరులు ఉన్నారు.



డీఎం రవీందర్‌కు వినతిపత్రం ఇస్తున్న శ్రీనివాస్‌గౌడ్

రూ.6లక్షలతో అండర్ డ్రైనేజీ పనులు : సర్పంచ్ శ్రీధర్

శంకర్‌పల్లి : శంకర్‌పల్లి పట్టణంలోని గణేష్‌నగర్ కాలనీలో త్వరలో రూ.6లక్షలతో అండర్ డ్రైనేజీ పనులు చేపడుతామని సర్పంచ్ బి.శ్రీధర్ తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయతీ నిధులు రూ.4 లక్షలు, ఎంపీటీసీ నిధులు రూ.2 లక్షలతో డ్రైనేజీ పనులు చేపడుతున్నామన్నారు. ఎక్కడ పడితే అక్కడ చెత్తాచెదారం వేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారి దోమలు, ఈగలు పెరిగి ప్రజలు రోగాల బారిన పడే అవకాశముున్నదని పేర్కొన్నారు. చెత్తను గ్రామ పంచాయతీ రిక్షాల్లో వేయాలని సూచించారు. పలు వార్డుల్లో నెలకొన్న సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తెచ్చారు. బీఎన్ఆర్ దవాఖాన ప్రాంతంలో రోడ్డును ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలను తొలగించాలని కాలనీవాసులు పేర్కొన్నారు. గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి రాములు, ఈఓ రాములు, వార్డు సభ్యులు మధు, వాసుదేవ్‌కన్నా, సట్టగల్ల శ్రీధర్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.



గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచ్ శ్రీధర్

10న విద్యార్థులకు క్రీడాపోటీలు

షాబాద్ : స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతుల సందర్భంగా ఈ నెల 9, 10 తేదీల్లో మండల కేంద్రంలోని పట్నం రాజేందర్‌రెడ్డి మినీ స్టేడియంలో పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి క్రీడలు నిర్వహించనున్నట్లు ఏబీవీపీ మండల కన్వీనర్ మహేశ్ అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాలికలకు కబడ్డీ, ఖోఖో, వ్యాస రచన, బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వివరాలకు 9502728103, 7997252250లలో సంప్రదించాలని సూచించారు.

మల్కాపూర్‌లో దంత వైద్య శిబిరం

చేవెళ్ల, నమస్తే తెలంగాణ : మండలంలోని మల్కాపూర్ గ్రామంలో వికారాబాద్‌కు చెందిన శ్రీసాయి డెంటల్ కళాశాల సౌజన్యంతో పర్యావరణ అవార్డు గ్రహీత రామకృష్ణ సహకారంతో శుక్రవారం దంత వైద్య శిబిరం నిర్వహించారు. 150 మంది గ్రామస్తులతోపాటు వంద మంది విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. మెరుగైన చికిత్స అవసరమున్న 70 మందిని శ్రీసాయి డెంటల్ కళాశాలకు రిఫర్ చేశారు. విద్యార్థులకు దంతాల పరిరక్షణపై డాక్టర్ విద్యాసాగర్ అవగాహన కల్పించారు. అనంతరం సర్పంచ్ గుండు వెంకటమ్మ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు గ్రామీణ ప్రజలకు ఉచితంగా వైద్య చికిత్సలు అందించడం అభినందనీయమన్నారు. కళాశాల పీఆర్వో రవికుమార్, డాక్టర్లు దీప్తి, మమత, రక్షిత, స్రవంతి, విశ్వద, అరవింద్ పాల్గొన్నారు.



దంత పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

దివ్యాంగులకు..
ప్రత్యేక సెన్సర్ పార్క్

ఐదు బ్లాక్‌లతో ప్రత్యేకంగా నిర్మాణం

అన్నిరకాల వైకల్యాలకు చికిత్సలు

మలక్‌పేట: నల్గొండ చౌరస్తాలోని వికలాంగుల సహకార సంస్థ ఆవరణలో 1.77కోట్ల వ్యయంతో వికలాంగులకోసం దేశంలోనే మొట్టమొదటిసారిగా నిర్మించిన వికలాంగుల సెన్సర్ పార్కు(జాతీయ ఉద్యానవనం) వికలాంగులకు విజ్ఞాన, వినోద కేంద్రంగానే కాకుండా ఆరోగ్యకేంద్రంగా కూడా ఉపయోగపడనుంది. వికలాంగులకు అన్ని విధాల సౌకర్యవంతంగా ఉండేలా నిర్మించిన ఈ పార్కులో దివ్యాంగులకు కావాల్సిన అన్ని సదుపాయాలను సమకూర్చారు. పార్కు మధ్యలో వినోద కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ప్రత్యేక ఆడిటోరియాన్ని ఏర్పాటుచేశారు. ప్రత్యేక వాక్ వేలు, వికలాంగులంతా ఒకేచోట కూర్చొని వారి అనుభవాలను పంచుకునేందుకు, వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా ప్రత్యేక ఆడిటోరియాన్ని ఏర్పాటుచేశారు. ఈ పార్కులోకి అడుగిడగానే కుడివైపున అంధుల ఆరాధ్య దైవమైన లూయిస్ బ్రెయిల్ విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. ఐదు బ్లాక్‌లు, ప్రత్యేక థెరపీ సెంటర్లతో నిర్మించిన ఈ పార్కులో అంగవైకల్యం కలవారితోపాటు బధిరులు, అంధుల చికిత్సకు కావాల్సిన అన్నిరకాల థెరపీలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. తద్వారా దివ్యాంగులు వారి ఆరోగ్యసమస్యలను త్వరగా పరిష్కరించుకోవచ్చు. ఈ సెన్సర్‌పార్కును దేశంలోనే మొదటిది కావడం గమనార్హం. 31 జిల్లాల నుంచి వచ్చే దివ్యాంగులకు కావాల్సిన కౌన్సెలింగ్ నిర్వహించి, వారి వయస్సు, అంగవైకల్యాన్ని బట్టి శిక్షణను ఇస్తారు. ఇది దివ్యాంగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.



నల్గొండ క్రాస్‌రోడ్‌లో దివ్యాంగుల పార్కులోని పరికరాలను పరిశీలిస్తున్న మంత్రులు నాయిని, కేటీఆర్ తదితరులు

వైకల్యస్థాయిని గుర్తించి చికిత్స..

బహుళ వైకల్యం, నరాల బలహీనత కలవారికి శారీరక వ్యాయామ థెరపీలు నిర్వహించి సరిదిద్దుతారు. శారీరక, మానసిక వికలాంగులు, అంధులు, వినికిడి లోపం, మూగ బధిరులకు వైకల్య స్థాయిని గుర్తించి వాటి ఆధారంగా లోపాల సవరణకు నిపుణులైన వైద్యుల వద్దకు పంపించటం, సకలాంగుల మాదిరిగా వికలాంగులు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పార్కులో విహరించేవిధంగా పార్కును నిర్మించారు. దివ్యాంగులు వారి ప్రతిభా పాటవాలను ప్రదర్శించుకునేందుకు వేదికను ఏర్పాటుచేశారు. దివ్యాంగుల జీవితాల్లో చాలా సంతోషకరమైన రోజు.

–చెరుకు నాగభూషణం(ఫెడ్ ప్రధాన కార్యదర్శి)





సాహెబ్‌నగర్‌లో రిజర్వాయర్ల ప్రారంభోత్సవ సభలో ప్రసంగిస్తున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ మల్లారెడ్డి, నగర మేయర్ బొంతు రామ్మోహన్, ఎమ్మెల్యేలు తీగల కృష్ణారెడ్డి, ఆర్ కృష్ణయ్య, డిప్యూటీ మేయర్ ఫసియుద్దీన్, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, జలమండలి ఎండీ దానకిషోర్ తదితరులు

జూన్ కల్లా..
ఎల్‌బీనగర్ మెట్రో



సాహెబ్‌నగర్‌లోని రిజర్వాయర్

డబుల్ బెడ్‌రూం ఇండ్లలో దివ్యాంగులకు 3%

ప్రత్యేక ఐటీ పార్క్ ఏర్పాటు

తాగునీటి తరహాలోనే డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన

ఎల్బీ నగర్‌లో రిజిస్ట్రేషన్ల సమస్యను పరిష్కరిస్తాం

అర్బన్ మిషన్ భగీరథ ప్రారంభోత్సవంలో మంత్రి కేటీఆర్

సైదాబాద్/మలక్‌పేట/వనస్థలిపురం, నమస్తే తెలంగాణ:

కొత్తగా నిర్మించిన రిజర్వాయర్లతో శివార్లలో నీటి ఇక్కట్లు తీరిపోయాయని మంత్రి కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఆయన పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ.325కోట్లతో జలమండలి 10వ డివిజన్ పరిధిలో పూర్తి చేసిన ఏడు రిజర్వాయర్లను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డితో కలిసి ఆయన శుక్రవారం ప్రారంభించారు. నల్గొండ చౌరస్తాలోని వికలాంగుల సహకార సంస్థ ఆవరణలో రూ. కోటి 77 లక్షల వ్యయంతో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా నిర్మించిన జాతీయ సెన్సర్ పార్క్‌ను ప్రారంభించారు. దీంతోపాటు మూసారాంబాగ్ డివిజన్ పరిధిలోని సిరిపురం కాలనీలో కోటి 20 లక్షల వ్యయంతో నిర్మించిన ఇండోర్ స్టేడియంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రతిఇంటికి తాగునీరిస్తామని, ఇవ్వకపోతే ఓట్లడగబోమని చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అని అన్నారు. తాగునీటి సమస్య పూర్తిగా పరిష్కారమైందని, దాని తరహాలోనే సుమారు 3వేల కోట్లతో డ్రైనేజీ వ్యవస్థను కూడా ప్రక్షాళన చేస్తామని తెలిపారు. అమరుడు శ్రీకాంతాచారి ఉద్యమం చేసిన గడ్డ ఎల్బీనగర్ అన్నారు. నియోజకవర్గంలో స్కైవేలు, ఫ్లైఓవర్లు నిర్మిస్తున్నామన్నారు.మరో రూ.7వందల కోట్లతో ఔటర్ రింగ్‌రోడ్ లోపల ఉన్న 174గ్రామాలకు తాగునీరు అందించేందుకు ప్రణాళికలను రూపొందించినట్లు తెలిపారు. లూయిి బ్రెయిలీ 209 జయంతి సందర్భంగా వికలాంగులు, ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారుల కోసం భారతదేశంలోనే ప్రత్యేకమైన పార్క్‌ను మొదటగా హైదరాబాద్ నగరంలో ఏర్పాటు చేసుకోవటం గర్వకారణంగా భావిస్తున్నానన్నారు. సెన్సర్ పార్క్ ఏర్పాటుకు కృషి చేసిన ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యే బలాల, జీహెచ్‌ఎంసీ కమిషనర్ డాక్టర్ జనార్దన్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయేషా ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులను అభినందిస్తున్నానని, వారి సహకారంలేకుండా సెన్సర్ పార్క్ ఏర్పాటు సాధ్యమయ్యేది కాదని అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో దివ్యాంగులకు మూడు శాతం కేటాయిస్తామని, గ్రౌండ్ ఫ్లోర్‌లోనే వారికి ఇస్తామని, దీంతోపాటు వారు ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. దివ్యాంగుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని లిఫ్ట్, ర్యాంపు సౌకర్యం కల్పించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, ఆయన శాఖ అధికారులకు అదేశాలు జారీచేయాలని జీహెచ్‌ఎంసీ డాక్టర్ జనార్దన్‌రెడ్డికి సూచించారు. మానవత్వంతో దివ్యాంగుల సమస్యలను పరిష్కరించటానికి వింద్య ఇన్ఫో కంపెనీ ప్రతినిధులతో బెంగుళూర్‌లో చర్చించామని, పది ఎకరాల స్థలంలో ఐటీ పార్క్ ఏర్పాటుచేయబోతున్నామని, దేశంలోనే మొట్ట మొదటి పార్క్‌గా ఇది నిలవనుందన్నారు. ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ మలక్‌పేటలో వికలాంగుల కోసం ప్రత్యేక పార్క్‌ను ఏర్పాటు చేసుకోవటం సంతోషకరమన్నారు. హోంశాఖమంత్రి నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ వికలాంగుల సమస్యలను పరిష్కరించటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఎంపీ మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి పరుగులు పెడుతున్నదన్నారు. దేశంలో నెంబర్ వన్ రాష్ట్రం తెలంగాణ అని, నెంబర్ సీఎం కేసీఆర్ అన్నారు. నగర మేయర్ బొంతు రామోహ్మన్ మాట్లాడుతూ గ్రేటర్ పరిధిలో వికలాంగుల కోసం వెయ్యి స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేశామని, 13 వేల సభ్యులు అందులో ఉన్నారని, వారికి బ్యాంకుల ద్వారా రుణాలను అందిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని కితాబునిచ్చారు. మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ బలాల మాట్లాడుతూ నియోజకవర్గంలో అత్యధికంగా దివ్యాంగులు ఉన్నారని, వీరికోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. వికలాంగుల ఆర్థికాభివృద్ధి సంస్థ చైర్మన్ వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ఐదు లక్షలమందిపైగా సామాజికి భద్రతా పింఛన్లు అందుతున్నాయని పేర్కొన్నారు. దివ్యాంగుల వివాహానికి అందించే ఆర్థిక సహాయాన్ని పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా అది చారిత్రాత్మకమేనని ఎల్బీనగర్ ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య అన్నారు. రైతులకు 24గంటల విద్యుత్ సరఫరా కలా నిజామా అన్న సందేహం కలుగుతున్నదన్నారు. అసాధ్యమనుకున్న దానిని సుసాధ్యం చేస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని ప్రశంసించారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్ డాక్టర్ జనార్దన్ రెడ్డి, వికలాంగుల కార్పొరేషన్ డైరెక్టర్ బి.శైలజ, నగర డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, మేయర్ బొంతు రామ్మోహన్, డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, జలమండలి ఎండీ దానకిషోర్, కార్పొరేటర్లు ముద్దగౌని లక్ష్మీప్రసన్న, రమావత్ పద్మానాయక్, జిట్టా రాజశేఖర్‌రెడ్డి, సామ రమణారెడ్డి, తిరుమల్‌రెడ్డి, జిన్నారం విఠల్‌రెడ్డి, ప్రవీణ్, శ్రీనివాసరావు, కొప్పుల విఠల్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, సంగీత, మార్కెట్ కమిటీ చైర్మన్ పుటం పురుషోత్తమరావు, డైరెక్టర్లు కత్తుల రాంబాబు, టంగుటూరి నాగరాజు, మొద్దు లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

47మిలియన్ లీటర్ల అదనపు నీరు..

ఎల్బీనగర్‌లో అర్బన్ భగీరథ కింద రూ.325కోట్లతో చేపట్టిన పనులు ప్రజలకు జల ఫలాలు అందజేస్తున్నాయి. జీహెచ్‌ఎంసీ పరిధిలో మొత్తం రూ.1900 కోట్లతో చేపట్టిన పనులు సీఎం కేసీఆర్ కలను నెరవేరుస్తున్నాయి. శుక్రవారం మంత్రి కేటీఆర్ ఏడు రిజర్వాయర్లను ప్రారంభించారు. అందులో జలమండలి 10వ డివిజన్ ప్రాంగణలో 26 మిలియన్ లీటర్ల సామర్థ్యం ఉన్న మూడు రిజర్వాయర్లు ఉన్నాయి. వాటితోపాటు ఎన్జీవోస్ కాలనీ గ్రీన్ టాంక్ సమీపంలోని 3.5మిలియన్ లీటర్ల సామర్థ్యం ఉన్న 2 రిజర్వాయర్లు, రెడ్ వాటర్ ట్యాంకు ప్రాంగణంలో 2 ఎంఎల్ సామర్థ్యం ఉన్న 1ట్యాంకు, వైట్ ట్యాంక్ వద్ద 3ఎంఎల్ సామర్థ్యం ఉన్న రెండు ట్యాంకులు, హుడా కాలనీలో 2ఎంఎల్ సామర్థ్యం ఉన్న 1రిజర్వాయర్, ఆటోనగర్‌లో 6ఎంఎల్ సామర్థ్యం ఉన్న 1, వాసవీ నగర్‌లో 5ఎంఎల్ సామర్థ్యం ఉన్న రెండు రిజర్వాయర్‌లను ప్రారంభించారు. సుమారు 300ల కిలోమీటర్ల మేర పైప్‌లైన్‌లు ఏర్పాటు చేయడంతోపాటు లక్షవరకు కొత్త కనెక్షన్లు ఇవ్వనున్నట్లు జలమండలి అధికారులు పేర్కొంటున్నారు.



మలక్‌పేటలో ఇండోర్ స్టేడియం ప్రారంభిస్తున్న మంత్రి కేటీఆర్



ఇండోర్ స్టేడియం ప్రారంభించి ఆడుతున్న డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, కేటీఆర్



సాహెబ్‌నగర్‌లో..

జూన్ కల్లా.. ఎల్‌బీనగర్ మెట్రో


సాహెబ్‌నగర్‌లో రిజర్వాయర్ల ప్రారంభోత్సవ సభలో ప్రసంగిస్తున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ మల్లారెడ్డి, నగర మేయర్ బొంతు రామ్మోహన్, ఎమ్మెల్యేలు తీగల కృష్ణారెడ్డి, ఆర్ కృష్ణయ్య, డిప్యూటీ మేయర్ ఫసియుద్దీన్, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, జలమండలి ఎండీ దానకిషోర్ తదితరులు


మలక్‌పేటలో ఇండోర్ స్టేడియం ప్రారంభిస్తున్న మంత్రి కేటీఆర్


సాహెబ్‌నగర్‌లోని రిజర్వాయర్

డబుల్ బెడ్‌రూం ఇండ్లలో దివ్యాంగులకు 3%

ప్రత్యేక ఐటీ పార్క్ ఏర్పాటు

తాగునీటి తరహాలోనే డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన

ఎల్బీనగర్‌లో రిజిస్ట్రేషన్ల సమస్యను పరిష్కరిస్తాం

అర్బన్ మిషన్ భగీరథ ప్రారంభోత్సవంలో మంత్రి కేటీఆర్

సైదాబాద్/మలక్‌పేట/వనస్థలిపురం, నమస్తే తెలంగాణ:

కొత్తగా నిర్మించిన రిజర్వాయర్లతో శివార్లలో నీటి ఇక్కట్లు తీరిపోయాయని మంత్రి కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఆయన పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ.325కోట్లతో జలమండలి 10వ డివిజన్ పరిధిలో పూర్తి చేసిన ఏడు రిజర్వాయర్లను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డితో కలిసి ఆయన శుక్రవారం ప్రారంభించారు. నల్గొండ చౌరస్తాలోని వికలాంగుల సహకార సంస్థ ఆవరణలో రూ. కోటి 77 లక్షల వ్యయంతో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా నిర్మించిన జాతీయ సెన్సర్ పార్క్‌ను ప్రారంభించారు. దీంతోపాటు మూసారాంబాగ్ డివిజన్ పరిధిలోని సిరిపురం కాలనీలో కోటి 20 లక్షల వ్యయంతో నిర్మించిన ఇండోర్ స్టేడియంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రతిఇంటికి తాగునీరిస్తామని, ఇవ్వకపోతే ఓట్లడగబోమని చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అని అన్నారు. తాగునీటి సమస్య పూర్తిగా పరిష్కారమైందని, దాని తరహాలోనే సుమారు 3వేల కోట్లతో డ్రైనేజీ వ్యవస్థను కూడా ప్రక్షాళన చేస్తామని తెలిపారు. అమరుడు శ్రీకాంతాచారి ఉద్యమం చేసిన గడ్డ ఎల్బీనగర్ అన్నారు. నియోజకవర్గంలో స్కైవేలు, ఫ్లైఓవర్లు నిర్మిస్తున్నామన్నారు.మరో రూ.7వందల కోట్లతో ఔటర్ రింగ్‌రోడ్ లోపల ఉన్న 174గ్రామాలకు తాగునీరు అందించేందుకు ప్రణాళికలను రూపొందించినట్లు తెలిపారు. లూయీ బ్రెయిలీ 209 జయంతి సందర్భంగా వికలాంగులు, ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారుల కోసం భారతదేశంలోనే ప్రత్యేకమైన పార్క్‌ను మొదటగా హైదరాబాద్ నగరంలో ఏర్పాటు చేసుకోవటం గర్వకారణంగా భావిస్తున్నానన్నారు. సెన్సర్ పార్క్ ఏర్పాటుకు కృషి చేసిన ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యే బలాల, జీహెచ్‌ఎంసీ కమిషనర్ డాక్టర్ జనార్దన్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయేషా ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులను అభినందిస్తున్నానని, వారి సహకారంలేకుండా సెన్సర్ పార్క్ ఏర్పాటు సాధ్యమయ్యేది కాదని అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో దివ్యాంగులకు మూడు శాతం కేటాయిస్తామని, గ్రౌండ్ ఫ్లోర్‌లోనే వారికి ఇస్తామని, దీంతోపాటు వారు ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. దివ్యాంగుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని లిఫ్ట్, ర్యాంపు సౌకర్యం కల్పించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, ఆయన శాఖ అధికారులకు అదేశాలు జారీచేయాలని జీహెచ్‌ఎంసీ డాక్టర్ జనార్దన్‌రెడ్డికి సూచించారు. మానవత్వంతో దివ్యాంగుల సమస్యలను పరిష్కరించటానికి వింధ్య ఇన్ఫో కంపెనీ ప్రతినిధులతో బెంగుళూర్‌లో చర్చించామని, పది ఎకరాల స్థలంలో ఐటీ పార్క్ ఏర్పాటుచేయబోతున్నామని, దేశంలోనే మొట్ట మొదటి పార్క్‌గా ఇది నిలవనుందన్నారు. ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ మలక్‌పేటలో వికలాంగుల కోసం ప్రత్యేక పార్క్‌ను ఏర్పాటు చేసుకోవటం సంతోషకరమన్నారు. హోంశాఖమంత్రి నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ వికలాంగుల సమస్యలను పరిష్కరించటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఎంపీ మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి పరుగులు పెడుతున్నదన్నారు. దేశంలో నెంబర్ వన్ రాష్ట్రం తెలంగాణ అని, నెంబర్ సీఎం కేసీఆర్ అన్నారు. నగర మేయర్ బొంతు రామోహ్మన్ మాట్లాడుతూ గ్రేటర్ పరిధిలో వికలాంగుల కోసం వెయ్యి స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేశామని, 13 వేల సభ్యులు అందులో ఉన్నారని, వారికి బ్యాంకుల ద్వారా రుణాలను అందిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని కితాబునిచ్చారు. మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ బలాల మాట్లాడుతూ నియోజకవర్గంలో అత్యధికంగా దివ్యాంగులు ఉన్నారని, వీరికోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. వికలాంగుల ఆర్థికాభివృద్ధి సంస్థ చైర్మన్ వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ఐదు లక్షలమందిపైగా సామాజికి భద్రతా పింఛన్లు అందుతున్నాయని పేర్కొన్నారు. దివ్యాంగుల వివాహానికి అందించే ఆర్థిక సహాయాన్ని పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా అది చారిత్రాత్మకమేనని ఎల్బీనగర్ ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య అన్నారు. రైతులకు 24గంటల విద్యుత్ సరఫరా కలా నిజామా అన్న సందేహం కలుగుతున్నదన్నారు. అసాధ్యమనుకున్న దానిని సుసాధ్యం చేస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని ప్రశంసించారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్ డాక్టర్ జనార్దన్ రెడ్డి, వికలాంగుల కార్పొరేషన్ డైరెక్టర్ బి.శైలజ, నగర డిప్యూటి మేయర్ బాబా ఫసియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, మేయర్ బొంతు రామ్మోహన్, డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, జలమండలి ఎండీ దానకిషోర్, కార్పొరేటర్లు ముద్దగౌని లక్ష్మీప్రసన్న, రమావత్ పద్మానాయక్, జిట్టా రాజశేఖర్‌రెడ్డి, సామ రమణారెడ్డి, తిరుమల్‌రెడ్డి, జిన్నారం విఠల్‌రెడ్డి, ప్రవీణ్, శ్రీనివాసరావు, కొప్పుల విఠల్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, సంగీత, మార్కెట్ కమిటీ చైర్మన్ పుటం పురుషోత్తమరావు, డైరెక్టర్లు కత్తుల రాంబాబు, టంగుటూరి నాగరాజు, మొద్దు లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

47మిలియన్ లీటర్ల అదనపు నీరు..

ఎల్బీనగర్‌లో అర్బన్ భగీరథ కింద రూ.325కోట్లతో చేపట్టిన పనులు ప్రజలకు జల ఫలాలు అందజేస్తున్నాయి. జీహెచ్‌ఎంసీ పరిధిలో మొత్తం రూ.1900 కోట్లతో చేపట్టిన పనులు సీఎం కేసీఆర్ కలను నెరవేరుస్తున్నాయి. శుక్రవారం మంత్రి కేటీఆర్ ఏడు రిజర్వాయర్లను ప్రారంభించారు. అందులో జలమండలి 10వ డివిజన్ ప్రాంగణలో 26 మిలియన్ లీటర్ల సామర్థ్యం ఉన్న మూడు రిజర్వాయర్లు ఉన్నాయి. వాటితోపాటు ఎన్జీవోస్ కాలనీ గ్రీన్ టాంక్ సమీపంలోని 3.5మిలియన్ లీటర్ల సామర్థ్యం ఉన్న 2 రిజర్వాయర్లు, రెడ్ వాటర్ ట్యాంకు ప్రాంగణంలో 2 ఎంఎల్ సామర్థ్యం ఉన్న 1ట్యాంకు, వైట్ ట్యాంక్ వద్ద 3ఎంఎల్ సామర్థ్యం ఉన్న రెండు ట్యాంకులు, హుడా కాలనీలో 2ఎంఎల్ సామర్థ్యం ఉన్న 1రిజర్వాయర్, ఆటోనగర్‌లో 6ఎంఎల్ సామర్థ్యం ఉన్న 1, వాసవీ నగర్‌లో 5ఎంఎల్ సామర్థ్యం ఉన్న రెండు రిజర్వాయర్‌లను ప్రారంభించారు. సుమారు 300ల కిలోమీటర్ల మేర పైప్‌లైన్‌లు ఏర్పాటు చేయడంతోపాటు లక్షవరకు కొత్త కనెక్షన్లు ఇవ్వనున్నట్లు జలమండలి అధికారులు పేర్కొంటున్నారు.


ఇండోర్ స్టేడియం ప్రారంభించి ఆడుతున్న డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, కేటీఆర్


సాహెబ్‌నగర్‌లో..

దివ్యాంగులకు..

ప్రత్యేక సెన్సర్ పార్క్

ఐదు బ్లాక్‌లతో ప్రత్యేకంగా నిర్మాణం

అన్నిరకాల వైకల్యాలకు చికిత్సలు

మలక్‌పేట: నల్గొండ చౌరస్తాలోని వికలాంగుల సహకార సంస్థ ఆవరణలో 1.77కోట్ల వ్యయంతో వికలాంగులకోసం దేశంలోనే మొట్టమొదటిసారిగా నిర్మించిన వికలాంగుల సెన్సర్ పార్కు(జాతీయ ఉద్యానవనం) వికలాంగులకు విజ్ఞాన, వినోద కేంద్రంగానే కాకుండా ఆరోగ్యకేంద్రంగా కూడా ఉపయోగపడనుంది. వికలాంగులకు అన్ని విధాల సౌకర్యవంతంగా ఉండేలా నిర్మించిన ఈ పార్కులో దివ్యాంగులకు కావాల్సిన అన్ని సదుపాయాలను సమకూర్చారు. పార్కు మధ్యలో వినోద కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ప్రత్యేక ఆడిటోరియాన్ని ఏర్పాటుచేశారు. ప్రత్యేక వాక్ వేలు, వికలాంగులంతా ఒకేచోట కూర్చొని వారి అనుభవాలను పంచుకునేందుకు, వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా ప్రత్యేక ఆడిటోరియాన్ని ఏర్పాటుచేశారు. ఈ పార్కులోకి అడుగిడగానే కుడివైపున అంధుల ఆరాధ్య దైవమైన లూయీస్ బ్రెయిల్ విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. ఐదు బ్లాక్‌లు, ప్రత్యేక థెరపీ సెంటర్లతో నిర్మించిన ఈ పార్కులో అంగవైకల్యం కలవారితోపాటు బధిరులు, అంధుల చికిత్సకు కావాల్సిన అన్నిరకాల థెరపీలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. తద్వారా దివ్యాంగులు వారి ఆరోగ్యసమస్యలను త్వరగా పరిష్కరించుకోవచ్చు. ఈ సెన్సర్‌పార్కును దేశంలోనే మొదటిది కావడం గమనార్హం. 31 జిల్లాల నుంచి వచ్చే దివ్యాంగులకు కావాల్సిన కౌన్సెలింగ్ నిర్వహించి, వారి వయస్సు, అంగవైకల్యాన్ని బట్టి శిక్షణను ఇస్తారు. ఇది దివ్యాంగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.


నల్గొండ క్రాస్‌రోడ్‌లో దివ్యాంగుల పార్కులోని పరికరాలను పరిశీలిస్తున్న మంత్రులు నాయిని, కేటీఆర్ తదితరులు

వైకల్యస్థాయిని గుర్తించి చికిత్స..

బహుళ వైకల్యం, నరాల బలహీనత కలవారికి శారీరక వ్యాయామ థెరపీలు నిర్వహించి సరిదిద్దుతారు. శారీరక, మానసిక వికలాంగులు, అంధులు, వినికిడి లోపం, మూగ బధిరులకు వైకల్య స్థాయిని గుర్తించి వాటి ఆధారంగా లోపాల సవరణకు నిపుణులైన వైద్యుల వద్దకు పంపించటం, సకలాంగుల మాదిరిగా వికలాంగులు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పార్కులో విహరించేవిధంగా పార్కును నిర్మించారు. దివ్యాంగులు వారి ప్రతిభా పాటవాలను ప్రదర్శించుకునేందుకు వేదికను ఏర్పాటుచేశారు. దివ్యాంగుల జీవితాల్లో చాలా సంతోషకరమైన రోజు.

–చెరుకు నాగభూషణం(ఫెడ్ ప్రధాన కార్యదర్శి)



పశువుల అంటువ్యాధులపై

పాడిరైతులకు అవగాహన అవసరం

- గ్రామాల్లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసిన పశువైద్యులు

ఆమనగల్లు, నమస్తేతెలంగాణ: సీజన్ వారీగా పశువులకు సోకే అంటువ్యాధులపై రైతులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని పశువైద్యుడు విజయ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కోనాపుర్, గేట్ తండాలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గాలికుంటు నివారణపై ఆయా గ్రామాల్లో పాడిరైతులకు వైద్య బృందం అవగాహన కల్పించారు. అంటువ్యాధులు సీజన్ వారీగా సోకే విధానం వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, పశువులకు టీకాలు వేయించకపోతే కలిగే దుష్ఫలితాలను ఆయన వివరించారు. అనంతరం ప్రభుత్వం పశువులకు కల్పిస్తున్న బీమా సౌకర్యాలపై తెలిపారు. ప్రభుత్వం పాడిరైతులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశువులకు అత్యవసర పరిస్థితిలో వైద్య చికిత్స కోసం తమను సంప్రదించాలని ఆయన కోరారు. అయా గ్రామాల్లో వైద్య సిబ్బందితో కలిసి 471 పశువులకు టీకాలను వేశారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది మల్లిశ్వరిదేవి, పాలాక్షి, శివలింగం, హరీశ్, రమేశ్, ప్రకాశ్, రైతులు తదితరలు పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

కడ్తాల్: పశువులకు రోగాలు రాకుండా పాడి రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని మండల పశువైద్యుడు మల్లేశ్ అన్నారు. మండల పరిధిలోని గోవిందాయిపల్లి గ్రామంలో శుక్రవారం పశువైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. గ్రామంలో 170 పశువులకు టీకాలు వేశామని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా పశువైద్యుడు మాట్లాడుతూ.. పశువులకు వచ్చే సీజనల్ వ్యాధులపై పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శనివారం మైసిగండి గ్రామంలో పశువులకు టీకాలు వేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది అఫ్సర్, వాల్యా, శ్రీశైలం, బురాన్, భీక్యానాయక్, పాడిరైతులు పాల్గొన్నారు.



ఆమనగల్లు: కోనాపుర్‌లో ఆవుకు టీకాలు వేస్తున్న వైద్యుడు విజయ్

మాడ్గుల: మండలంలోని అవురుపల్లి గ్రామంలో పాడి పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేశారు. సుమారు 350 మూగజీవాలకు టీకాలు వేసిన్నట్లు డాక్టర్ శేఖర్ చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల్లో టీకాలను వేస్తున్నందున పాడిరైతులు తమ పశువులకు తప్పనిసరిగా మందులను వేయించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లాలయ్యగౌడ్ రైతులు లక్ష్మయ్య, మల్లయ్య, శంకరయ్య సిబ్బంది పాల్గొన్నారు.



మాడ్గుల: అవురుపల్లిలో
గాలికుంటు నివారణ టీకా వేస్తున్న డాక్టర్ శేఖర్ తదితరులు



తహసీల్దార్ కార్యాలయం నూతన భవనాన్ని పరిశీలిస్తున్న జడ్పీటీసీ నర్సింహ, తహసీల్దార్ జ్యోతి తదితరులు

తహసీల్దార్ కార్యాలయం ప్రారంభానికి సిద్ధం

తలకొండపల్లి: మండల కేంద్రంలో నిర్మిస్తున్న తహసీల్దార్ నూతన కార్యాలయం భవానాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని జడ్పీటీసీ నర్సింహ అన్నారు. తహసీల్దార్ జ్యోతి కలిసి ఆయన నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని సందర్శించారు. నిర్మాణం పనులు పూర్తికావచ్చాయని త్వరలోనే ప్రారంభించి మండల ప్రజలకు కార్యాలయాన్ని అందుబాటులోకి తేనున్నట్లు చెప్పారు.

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మల్లేశ్‌కు జన్మదిన శుభాకాంక్షలు



మల్లేశ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కడ్తాల్: కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు క్యామ మల్లేశ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మండల కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మల్లేశ్‌ను కలిసిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి గుడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, బాలకృష్ణ, రాజు తదితరులు ఉన్నారు.

బోర్ డ్రిల్లింగ్ పనులను ప్రారంభించిన సర్పంచ్

మాడ్గుల: మండలంలోని ఇర్విన్ గ్రామంలో శుక్రవారం ఎస్సీ కాలనీలో 14వ ఫైనాన్స్ నిధుల నుంచి బోర్ డ్రిల్లింగ్ పనులను సర్పంచ్ లక్ష్మమ్మ ప్రారంభించారు. ఎస్సీ కాలనీలోని 5వ వార్డులో నీటీ సమస్య ఉండడంతో బోరు వేయిస్తున్నట్లు సర్పంచ్ లక్ష్మమ్మ చెప్పారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రవి, దనుంజయ, తుప్పలయ్యగౌడ్, యాదయ్యగౌడ్, వెంకటయ్యగౌడ్ పాల్గొన్నారు.

చెట్ల పన్ను రద్దు హర్షణీయం

- గౌడ సంఘం మండల నాయకులు



మాట్లాడుతున్న గౌడ సంఘం మండల నాయకులు

కడ్తాల్: గౌడ కులుస్తులు, కల్లు గీత కార్మికుల సంక్షేమానికి టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు హర్షణీయమని మండల గౌడ సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వారు స్థానిక విలేకరులతో మాట్లాడారు. గీత కార్మికులకు సంబంధించిన ఈత, తాటిచెట్లకు చెందిన పన్నును రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడం అభినందనీయమని తెలిపారు. ఎక్సైజ్ అధికారులు గీత కార్మికుల నుంచి ఎలాంటి పన్నులు వసూలు చేయకుండా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారన్నారు. గీత కార్మిక సొసైటీల రెన్యూవల్స్‌ను పది సంవత్సరాలకు ఒకమారు చేసేందుకు ప్రభుత్వం జీవో జారీ చేసిందని పేర్కొన్నారు. అలాగే గీత కార్మికులకు గుర్తింపు కార్డులను ఇస్తామని ప్రకటించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాల హయాంలో గీత కార్మికులు అనేక కష్టాలు పడాల్సివచ్చేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాకే గీత కార్మికుల సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారమవుతున్నాయని వారు వివరించారు. గీత కార్మికుల సమస్యలను పరిష్కారిస్తున్న సీఎం కేసీఆర్‌కు, ఎక్సైజ్‌శాఖ మంత్రి పద్మారావులకు గౌడ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎర్ర సత్యనారాయణగౌడ్, కందికంటి రంగయ్యగౌడ్, రావుల కిష్టాయ్యగౌడ్, రావుల శ్రీనివాస్‌గౌడ్, మాదారం రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతి పొందిన శ్రీకాంత్‌గౌడ్‌కు సన్మానం



శ్రీకాంత్‌గౌడ్‌ను సన్మానిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

కడ్తాల్: కడ్తాల్ ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహిస్తూ.. ఇంటిలిజెన్స్ సీఐగా ఉద్యోగోన్నతి పొంది హైదరాబాద్‌కు బదిలీ అయిన గవ్వల శ్రీకాంత్‌గౌడ్‌ను మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిప్పళ్ల వెంకటేశ్ ఆధ్వర్యంలో నాయకులు సన్మానించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీకాంత్‌గౌడ్‌ను బీసీ సంక్షేమ సంఘం నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. కడ్తాల్ మండలానికి తొలి ఎస్‌హెచ్ఓగా వచ్చిన శ్రీకాంత్‌గౌడ్, మండల ప్రజలందరి మన్ననలు పొందారన్నారు. అందరితో స్నేహభావంతో ఉంటూ విధులు నిర్వహించారని, మండలంలో శాంతిభద్రతలు కాపాడడంలో ఆయన ముఖ్యపాత్ర పోషించారని పేర్కొన్నారు. అనంతరం నూతన ఎస్‌హెచ్‌ఓ సుందరయ్యను నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో చరికొండ సర్పంచ్ లాల్‌కోట నర్సింహాగౌడ్, నాయకులు చందోజీ, రమేశ్ అయ్యగారు, శ్రీధర్ పంతులు, మహేశ్ హెచ్ఆర్, రాజేందర్‌యాదవ్, రాజేందర్‌గౌడ్, రాజేశ్, భానుకిరణ్, మహేశ్, ఏఎస్ఐ పద్మయ్య, సిబ్బంది ఉమేశ్, దశరథం, శాంసన్ పాల్గొన్నారు.



అప్పారెడ్డిపల్లి వద్ద కల్వర్టు పనులను పరిశీలిస్తున్న ఎస్సీ హన్మంతరావు తదితరులు

బీటీ రోడ్డు పనులను పరిశీలించిన పీఆర్ ఎస్సీ

మాడ్గుల: మండలంలోని అప్పారెడ్డిపల్లి నుంచి వయా జయరాంతండా నుంచి మాడ్గుల వరకు జరుగుతున్న బీటీ రోడ్డు పనులను పంచాయతీరాజ్ ఎస్సీ హన్మంతరావు శుక్రవారం పరిశీలించారు. కల్వర్టు పనులను ఆయన పరిశీలించగా జయరాంతండా వద్ద రోడ్డుకు పక్కనే ఉన్న బావికి గోడను నిర్మించి రోడ్డు వెడల్పు చేయాలని గిరిజనులు లక్ష్మణ్‌నాయక్, దాసునాయక్ తదితరులు హన్మంతరావును కోరారు. మాడ్గుల నుంచి కలకొండ వెళ్లే దారిలో నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు ఆయన సూచించారు. కార్యక్రమంలో ఈఈ సురేశ్‌చంద్రారెడ్డి, డీఈఈ తిరుపతిరెడ్డి, ఏఈ అశోక్, అప్పారెడ్డిపల్లి మాజీ సర్పంచ్, టీఆర్ఎస్ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి, విజయవర్ధన్‌రెడ్డి, యాదయ్యగౌడ్, నారయ్య, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

పేద విద్యార్థుల చదువుకు సీఎం కేసీఆర్ కృషి

- జడ్పీటీసీ నర్సింహ

తలకొండపల్లి : ముఖ్యమంత్రి కేసీఆర్ పేద విద్యార్థులు చదువు కోసం కోట్ల రూపాయలను ఖర్చు పెట్టి వారి ఉన్నతికి తోడ్పాటు ఇస్తున్నట్లు జడ్పీటీసీ నర్సింహ అన్నారు. శుక్రవారం కేబీజీవీబీలో విద్యార్థినులకు ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన పరిశుభ్రత కిట్లను జడ్పీటీసీ నర్సింహ, ఎంపీపీ లక్ష్మీరఘురామ్ అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతీ, ఎంఈఓ సర్దార్‌నాయక్, గ్రామస్తులు, ఉపాధ్యాయురాండ్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదువాలి

- వ్యక్తిత్వ వికాస నిపుణుడు జైపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న వ్యక్తిత్వ వికాస నిపుణుడు జైపాల్‌రెడ్డి

కడ్తాల్: విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి, జీవితంతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వ్యక్తిత్వ వికాస నిపుణుడు కాసాల జైపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి జైపాల్‌రెడ్డి మాట్లాడారు. విద్యార్థులు తరగతి గదుల్లో గురువులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వినాలని అన్నారు. విద్యార్థులకు చదువులు ఎంతో ముఖ్యమో... క్రమశిక్షణ కుడా అంతే ముఖ్యమన్నారు. మహనీయుల జీవిత చరిత్రలతో పాటు, సమాజ పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. మనం నేర్చుకున్న విజ్ఞానాన్ని పది మందికి పంచినప్పుడే.. దానికి సరైన అర్థం ఉంటుందని చెప్పారు. విద్యార్థులు జీవితంలో రాణించాలంటే ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు జంగయ్య, ఉమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్: నేడు 33బై 11 కేవీ ఎన్‌పీఏ విద్యుత్ సబ్‌స్టేషన్, 11 కేవీ హసన్‌నగర్ సబ్‌స్టేషన్ల పరిధిలో మరమ్మతుల కారణంగా ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో రాజేంద్రనగర్ డీఈ శివశంకర్ ఓ ప్రకటనలో తెలిపారు.అందుకోసం ఈ సబ్‌స్టేషన్ల పరిధిలోని హసన్‌నగర్, బాబుల్‌రెడ్డినగర్, రాఘవేంద్రకాలనీ, శాస్త్రీపురం, శివరాంపల్లి, వీకర్‌సెక్షన్ కాలనీ, ఆరాంఘర్ , ఇంద్రానగర్, మహ్మద్‌నగర్, బాబానగర్, ఉక్తాకాలనీ, మోహన్‌రెడ్డినగర్, మోహన్‌రెడ్డినగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.

గిరిజనుల అభివృద్ధి చేయడానికి ఎస్టీ కమిషన్ కృషి




సమావేశంలో మాట్లాడుతున్న మాయాచింతన్, హాజరైన గిరిజనులు, విద్యార్థినులు

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యురాలు మాయాచింతమన్

రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, నమస్తేతెలంగాణ : గిరిజనులను అభివృద్ధి పథంలో నడిపించడానికి జాతీయ ఎస్టీ కమిషన్ అన్ని విధాలా కృషి చేస్తుందని కమిషన్ సభ్యురాలు మాయాచింతమన్ ఇవంతే అన్నారు. శుక్రవారం జిల్లా పర్యటనలో భాగంగా గోపనపల్లితండాను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గిరిజనులు ఎక్కువమంది వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారని, పట్టణాలు అభివృద్ధి చెందడం వల్ల వారు భూములను కోల్పోతున్నారని అన్నారు. గిరిజనుల పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి వారి అభివృద్ధికి తోడ్పడాలని సంబంధిత అధికారులను కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులు అభివృద్ధికి పలు పథకాలను ప్రవేశపెడుతున్నా, అవగాహన లేక అర్హులు సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలను గిరిజనులు సద్వినియోగం చేసుకునేలా అధికారులు తోడ్పడాలన్నారు. ఏమైనా సమస్యలుంటే జాతీయ ఎస్సీ కమిషన్‌కు నివేదిక సమర్పించాలని, సమర్పించిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. అంతకుముందు జమనగల్లు పాఠశాల విద్యార్థులు సంప్రదాయ నృత్యంతో అలరించారు. కార్యక్రమంలో గిరిజన శాఖ డిప్యూటీ డైరెక్టర్ కల్యాణిరెడ్డి, డిప్యూటీ కమిషనర్ మమత, జిల్లా గిరిజన సంక్షేమాధికారి రమాదేవి, ఆర్డీఓ శ్రీనివాస్, ఏసీపీ రవికుమార్, హైదరాబాద్ గిరిజన సంక్షేమాధికారి రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00

INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM

INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM

PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM

PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM

PVR పివిఆర్ -పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM

BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM

BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM

Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM

TIVOLI టివోలి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM

MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM

ASIAN GPR MULTIPLEX జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM

Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM

Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM

ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM

Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM

ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM

MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.,15, 8.00, 10.45

ASIAN RADHIKA రాధిక- కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM

ASIAN M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM

T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00

ASIAN SHAHENSHAH షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM

ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM

GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10

S2 ఎస్2 సినిమాస్ - వరంగల్

ప్రతిమా - కరీంనగర్
దేవి - జనగాం
రామకృష్ణ - షాద్‌నగర్
నటరాజ్ - నల్గొండ

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30

మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15

శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30

శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15

SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00

భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00

గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15

శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15

శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15

లక్ష్మీ కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00

శ్రీ ప్రేమ- తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00

సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15

గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00

సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00

కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00

శ్రీదేవి- చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30

ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM

SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00

గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

సూపర్- బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00

విమల్- బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00

అంబ- మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహర్ రంగ - పస్ర

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్

శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మి - యాదగిరిగుట్ట
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండూర్
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల-సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివే - కొప్పల్
అపర్ణ- మాన్వి

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

శివపార్వతి - కూకట్‌పల్లి

వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి
Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి
Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్
PVR పివిఆర్ - బంజారాహిల్స్
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
PVR పివిఆర్ -పంజాగుట్ట
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN GPR MULTIPLEX జిపిఆర్-కూకట్‌పల్లి
ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN RADHIKA రాధిక- కాప్రా
TIVOLI టివోలి - సికింద్రాబాద్
ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN SHAHENSHAH షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
ASIAN M CUBE - అత్తాపూర్
MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్

Cinetown MIYAPUR సినీటౌన్ - మియాపూర్

శ్రీకృష్ణ 70MM A/C- ఉప్పల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం: ఆరోగ్య విషయంలో కొంత జాగ్రత్త అవసరం. మానసికం గా కొంత ఆందోళనగా ఉంటుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవసరం. దూర ప్రయాణం కానీ, ఉద్యోగంలో మార్పు కానీ ఉం టుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. వ్యాపార లావాదేవీలకు అనుకూల దినం కాదు.

వృషభం : పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఇంటి విషయాలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. వాహన కొనుగోలు లేదా భూ సంబంధ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. మానసిక ఆందోళనకు, ఆవేశానికి గురికాకండి. ప్రశాంత చిత్తంతో ఉంటేనే అన్ని పనులు చేయగలుగుతారు.

మిథునం : ఈ రోజు అనుకూలంగా ఉంటుంది. ముఖ్యంగా మీ వృత్తిపరంగా మంచి గుర్తింపును పొందుతారు. ఉద్యోగంలో ప్ర మోషన్ లేదా ట్రాన్స్‌ఫర్ కొరకు ఎదురుచూస్తున్న వారికి ఈ రోజు ముఖ్యసమాచారం అందుతుంది. మిత్రులను లేదా బంధువుల ను కలుస్తారు.

కర్కాటకం : మానసికంగా కొంత అశాంతిగా ఉంటారు. పని చేయటానికి బద్ధకిస్తారు. అలాగే ముఖ్యమైన పనులు వాయిదా వేసే అవకాశముంటుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవస రం. అలాగే బంధువులతో మాట కారణంగా సమస్య వచ్చే అవకాశముంటుంది. దూర ప్రయాణాల విషయంలో అనుకూలం.

సింహం : ఆర్థికంగా ఈ రోజు అనుకూలిస్తుంది. మొండి బకాయిలువసూలవుతాయి. ఆర్థికాభివృద్ధిలో మీరు అనుకున్న లక్ష్యాలను చేరుకోవటానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు.

కన్య : బద్ధకానికి, అసూయకు చోటివ్వకండి. మీ ప్రవర్తన కారణం గా సమస్యలు వచ్చే అవకాశముంటుంది. మీరు తీసుకునే నిర్ణయాల విషయంలో కూడా జాగ్రత్త అవసరం. ఏమరుపాటుగా తీసుకునే నిర్ణయాల కారణంగా భవిష్యత్తులో ఇబ్బంది పడే అవకాశముంటుంది. గర్వానికి, అహంకారానికి తావివ్వకండి.

తుల : మీరు ఈ రోజు ఆనందంగా గడుపుతారు. అనుకున్న పనులు నెరవేర్చుకోగలుగుతారు. అవకాశాలు అందివస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది, మానసికంగా ఉత్సాహంగా ఉంటారు. వినోద కార్యక్రమాల్లో మునిగితేలుతారు.

వృశ్చికం : మీరు ఏదైనా కొత్త పని ప్రారంభించాలనుకుంటే దానికి ఈ రోజు చాలా అనుకూలమైనది. మీరు ప్రారంభం చేసే పనుల్లో విజయం సాధిస్తారు. ఉద్యోగంలో ప్రగతి సాధిస్తారు. ఆటంకాలు తొలగి పోతాయి. చెప్పుడు మాటలను పట్టించుకోకండి.

ధనుస్సు : ఈ రోజు ఆర్థిక వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. కొత్త వ్యక్తుల కారాణంగా లేదా నూతన లావాదేవీల కారణంగా డబ్బు నష్టపోయే అవకాశముంటుంది. మీ శత్రువులమీద ఒక కన్నేసి ఉం చండి వారి కారణంగా ఆర్థికంగా నష్టపోయే అవకాశముంటుంది. పెట్టుబడులకు అనువైన రోజు కాదు.

మకరం : ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. మూత్ర సంబంధ సమస్యలు కాని, చర్మ సంబంధ ఆరోగ్య సమస్యలతో కానీ బాధ పడే అవకాశముంది. ఆర్థికంగా ఖర్చులు పెరుగుతాయి. ఇతరులతో మాట్లాడేప్పుడు జాగ్రత్తగా ఉండటం మంచిది. ఎక్కువ ఆవేశానికి కాని, అసహనానికి కాని లోనవకండి. పనులు వాయిదా పడినా, పట్టుదల వీడకుండా ప్రయత్నం చేయటం మంచిది.

కుంభం : మానసికంగా ప్రశాంతంగా ఉంటారు. కుటుంబంలో సమస్యలు తగ్గుతాయి. కుటుంబంతో ఎక్కువ సమయం గడుపుతారు. ఆనందంగా ఉంటారు. కొత్త పనులు చేపట్టడానికి అనుకూల సమయం. పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు.

మీనం : ఆరోగ్యం బాగుంటుంది. వినోద కార్యక్రమాలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. వాహనసౌఖ్యం ఉంటుంది. చిరకాల మిత్రులు కలుస్తారు. ఖర్చుల విషయంలో ఆచి, తూచి అడుగేయండి.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

- ఎంపీపీ జయమ్మ

మంచాల : గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని మంచాల ఎంపీపీ గుండమోని జయమ్మ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రంగాపూర్, ఎల్లమ్మతండా, మంచాల, ఆరుట్ల, లింగంపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా రంగాపూర్‌లో జరిగిన గ్రామసభలో ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్నా ప్రజలు నేరుగా సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల దృష్టికి తీసుకువస్తే పరిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కూడా గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి పరిష్కరిస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కాళ్ల చంద్రమ్మ, ఆనంగల్ల యాదయ్య, ప్రమీల, జగదీశ్వర్, వాసవి, వైస్‌ఎంపీపీ దన్నె బాషయ్య, ఉపసర్పంచ్ మాదవరెడ్డి, మహేందర్‌యాదవ్, ఈఓపీఆర్డీ మధుసూదనాచారి, పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సెల్ కమిషన్ సభ్యుడు రాంబల్‌నాయక్ శుక్రవారం ప్రగతి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పూల బొకే అందిస్తున్న దృశ్యమిది.

సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి

- ప్రభుత్వ దవాఖాన, హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే యాదయ్య

చేవెళ్ల, నమస్తే తెలంగాణ: సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. శుక్రవారం చేవెళ్ల పట్టణంలో హైదరాబాద్-బీజాపూర్ నేషనల్ హైవేపై నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. అనంతరం చేవెళ్ల ప్రభుత్వ దవాఖానలో రోగులకు అందుతున్న వైద్య సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. చేవెళ్లలోని బాలికల వసతి గృహాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ బాలయ్య, టీఆర్‌ఎస్ నాయకులు దేవుని శర్వలింగం, బక్కారెడ్డి యాదిరెడ్డి, రవీందర్ తదితరులున్నారు.



బాలికల వసతి గృహంలో విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

విద్యుతాఘాతంతో ఆవు మృత్యువాత

యాచారం : విద్యుత్ షాక్‌కు గురై ఓ పాడి ఆవు మృత్యువాతపడిన ఘటన మండల పరిధిలోని గున్‌గల్‌లో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. గున్‌గల్ గ్రామానికి చెందిన అచ్చన బీరప్ప అనే పాడిరైతుకు చెందిన ఆవు గున్‌గల్-మంచాల రోడ్డులో మేస్తుండగా 11కేవీ విద్యుత్ వైర్ తగిలి షాక్‌కు గురై అక్కడికక్కడే మృత్యువాత పడింది. సుమారు రూ.80వేల ఖరీదు చేసే ఆవు మృతిచెందడంతో బీరప్ప కన్నీరు మున్నీరయ్యాడు. చనిపోయిన ఆవును టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అచ్చన మల్లికార్జున్ పరిశీలించి రైతును ఓదార్చాడు. విద్యుత్ అధికారులు స్పందించి రైతును అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.

దివ్యాంగురాలిపై లైంగికదాడి కేసులో

నిందితుడికి జీవిత ఖైదు

రంగారెడ్డి కోర్టు : దివ్యాంగురాలైన బాలికపై లైంగికదాడికి పాల్పడిన మహమ్మద్ జాఫరుద్దీన్ అలియాస్ జాఫర్‌కు ఫోక్సో చట్టం ప్రకారం జీవితఖైదు జైలుశిక్ష, 5000 రూపాయల జరిమానా విధిస్తూ రంగారెడ్డిజిల్లా కోర్టు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి కె.సునీత శుక్రవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూటర్ రావుల వెంకటరెడ్డి కథనం ప్రకారం.. రాజేంద్రనగర్ మండలం అర్ధమహల్ ప్రాంతంలో బీద కుటుంబానికి చెందిన మూగ, చెవిటి దివ్యాంగురాలైన బాలిక (16) భిక్షాటన చేసేది. ఎంఎం పహడీకి చెందిన ఆటోడ్రైవర్ మహమ్మద్ జాఫరుద్దీన్ 2015 జూన్ 29న రోడ్డు పక్కన ఒంటరిగా ఉన్న బాలికను ఆటోలో లింగన్నగుట్ట ప్రాంతానికి ఎత్తుకెళ్లి లైంగికదాడికి పాల్పడి తిరిగి అర్ధమహల్ ప్రాంతంలో వదిలేసాడు. విషయం తెలుసుకున్న బాధిత కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో ప్రవేశపెట్టారు. విచారణ అనంతరం కోర్టు నిందితుడికి జీవితఖైదు జైలుశిక్ష ఖరారు చేస్తూ తీర్పునిచ్చింది.

ఫార్మాసిటీ భూ సేకరణను

వేగవంతం చేయాలి

- జేసీ సుందర్ అబ్నార్

యాచారం : ఫార్మాసిటీ ఏర్పాటులో భాగంగా కొనసాగుతున్న భూసేకరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సుందర్ అబ్నార్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఫార్మాసిటీ భూసేకరణపై ఆరాతీశారు. ఇప్పటివరకు సేకరించిన పట్టాభూముల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. గ్రామాల్లో రైతులకు నోటీసులు అందజేసి పట్టాభూములను సేకరించాలన్నారు. రైతులకు అందాల్సిన నష్టపరిహారంపై ఆరాతీసి సమస్యలుంటే వాటిని పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ మధుకర్‌రెడ్డి, తహసీల్దార్ పద్మనాభరావుతోపాటు మాడ్గుల, కడ్తాల్, కందుకూరు తహసీల్దార్లు పాల్గొన్నారు.

డుమ్మా కొట్టిన అధికారులపై చర్యలు తీసుకుంటాం

- చేవెళ్ల మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే యాదయ్య

చేవెళ్ల, నమస్తే తెలంగాణ : మండల సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకునే విధంగా కలెక్టర్‌కు నివేదిక ఇస్తామని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల ఎంపీపీ బాలరాజు అధ్యక్షతన శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 3నెలలకోసారి జరిగే మండల సమావేశానికి అధికారులు సకాలంలో హాజరుకాకపోవడం దారుణమన్నారు. హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకునేలా కలెక్టర్‌కు నివేదిక పంపించాలని ఎంపీడీఓ రత్నమ్మను ఆదేశించారు. మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ఉపాధిహామీ ద్వారా నిధులు అందిస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సభ్యులకు సూచించారు. అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా సమర్థవంతంగా పనిచేయాలన్నారు. అంతకుముందు వివిధ శాఖల అధికారులు పలు అంశాలను శాఖల వారీగా మొక్కుబడిగా చదివి వినిపించారు. అధికారుల పనితీరుపై పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అసహనం వ్యక్తం చేశారు. సమావేశంలో ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ రత్నమ్మ, ఏడీఏ దేవ్‌కుమార్, డీఈ రాజేశ్, వైస్ ఎంపీపీ వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు అనంతరాములుగౌడ్, హన్మంత్‌రెడ్డి, వీరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, జంగారెడ్డి, శ్యామలయ్య, రాంరెడ్డి, జంగయ్య, యాదయ్య, ఎంపీటీసీలు పద్మ, యాలాల కావేరి, అంతమ్మ, సుమలత, నర్సింహారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యాదయ్య

ఇంజాపూర్, కమ్మగూడ గ్రామసభల్లో ప్రజా సమస్యల వాడీవేడి చర్చ

హయత్‌నగర్ : అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఇంజాపూర్, కమ్మగూడ గ్రామాల్లో శుక్రవారం సర్పంచ్‌లు నోముల దయానంద్‌గౌడ్, వలిగె బాబు అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభల్లో ప్రజా సమస్యలపై వాడీవేడి చర్చ జరిగింది. ఇంజాపూర్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి పూనుకోవాలని ప్రజలు కోరారు. శ్మశానవాటిక, జడ్పీహెచ్‌ఎస్ ప్రహరీ, స్కూల్ వద్ద బోర్డు ఏర్పాటు, వేంకటేశ్వర కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం, ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారుల వివరాలు ఎంపీడీఓకు పంపుట, గ్రామంలో పందులు, కుక్కల నిరవాణపై చర్చలపై సభలో తీర్మానాలు చేశారు. సీసీ రోడ్ల నిర్మాణం గురించి అధికారులకు ప్రతిపాదనలు పంపామని, దశల వారీగా అభివృద్ధి పనులు చేపడుతామని సర్పంచ్ దయానంద్‌గౌడ్ అన్నారు. అదేవిధంగా కమ్మగూడ గ్రామంలోని ఆయా కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, మరుగుదొడ్ల బిల్లులు, సుందరయ్య కాలనీలో ఇంటి నెంబర్లు, గ్రామంలో పందుల సమస్యపై చర్చించారు. మంచినీటి పాత లైన్లను సమూలంగా మార్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి అధికారులకు పంపిస్తామని సర్పంచ్ వలిగె బాబు అన్నారు. సమావేశంలో ఎంపీటీసీ సుజాత, ఉప సర్పంచ్ కౌశిక అయిలయ్య, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

భజన సంకీర్తన అతి ప్రాచీనమైనది

● భక్తి భజన సంకీర్తన ప్రచార పరిషత్ అధ్యక్షురాలు సుధారాణి ● ముగిసిన అఖండ భజన సంకీర్తన

కడ్తాల్ : ఆధ్యాత్మిక భజన సంకీర్తన ప్రక్రియ హిందూ ధర్మంలో అతి ప్రాచీనమైన, అత్యంత ఆవశ్యకమైనదని భక్తి భజన సంకీర్తన ప్రచార పరిషత్ రాష్ట్ర అధ్యక్షురాలు సుధారాణి అన్నారు. మండలంలోని అన్మాస్‌పల్లి గ్రామ వేంకటేశ్వర దేవాలయంలో కొర్పోలు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న 'అఖండ సర్వదేవత నామ భజన సంకీర్తనా యజ్ఞ సప్తాహమ్' కార్యక్రమం శుక్రవారం ముగిసింది. వారం రోజులుగా నిర్వహించిన అఖండ సంకీర్తన కార్యక్రమంలో 31 జిల్లాల నుంచి వచ్చిన భజనపరులు సంకీర్తనలు చేశారు. ముగింపు సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న విశ్రాంత ఆచార్యులు ప్రొద్దుటూరి ఎల్లారెడ్డి, కొసిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలన్నారు. నవవిధ భక్తి మార్గాల్లో భజన సంకీర్తన భగవంతుడికి అత్యంత ప్రీతికరమైనదని పేర్కొన్నారు. నిత్యం తల్లిదండ్రులను పూజించాలని, దేవాలయాలకు వెళ్లి భజనలు చేయాలని సూచించారు. భజన సంకీర్తన పరిషత్ రాష్ట్ర అధ్యక్షురాలు సుధారాణి, కార్యదర్శి శివప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించాకే భజన సంకీర్తనలకు, వాగ్గేయకారులకు గుర్తింపు లభించిందన్నారు. తెలంగాణలో ప్రాచీన కాలంనాటి సంకీర్తనలను వెలుగులోకి తేవడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. నాటి వేపూరి హనుమంతు, ఖాజా అహ్మదుద్దీన్, సర్దార్‌నగర్ ఆజీమ్‌దడకా, రాఘంచర్ల వెంకటదాసు వంటి వాగ్గేయకారుల సంకీర్తనలు ప్రపంచానికి తెలియజేసేందుకు పాటుపడుతున్నామని పేర్కొన్నారు. 2016లో అప్పటి 10 జిల్లాల్లోని ఆరు వేల మంది కళాకారులతో 25రోజులపాటు భజన సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ప్రతి పల్లెలో సంకీర్తన భజన బృందాలను తయారు చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. అనంతరం వివిధ జిల్లాల నుంచి వచ్చిన భజనపరులను నిర్వాహకులు, గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ వ్యవస్థాపకురాలు లీలాలక్ష్మారెడ్డి, ఎంపీటీసీలు వెంకటేష్, లక్ష్మయ్య, నాయకులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, బీచ్యానాయక్, జంగారెడ్డి, పాపిరెడ్డి, కేశవులుయాదవ్, జగన్‌గౌడ్, పర్వతాలు, నర్సింహాగౌడ్, రాజాగౌడ్, యాదయ్య, అనిల్‌కుమార్‌యాదవ్, మల్లయ్య, వెంకటేష్, శంకర్, శ్రీరాములు, భూపతిరెడ్డి, జంగయ్య, బాలయ్య, కృష్ణయ్య, దేవేందర్‌గౌడ్, మాసయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



భజన మండలి సభ్యులను సన్మానిస్తున్న నిర్వాహకుడు కృష్ణారెడ్డి

పత్తి మిల్లులో అగ్నిప్రమాదం

రూ.50లక్షల ఆస్తి నష్టం

కొత్తూరు : షార్ట్ సర్క్యూట్‌లో పత్తి పరిశ్రమలో అగ్నిప్రమాదం చోటుచేసుకున్నది. దీంతో పత్తి భారీగా కాలిపోవడంతో సుమారు రూ.50లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ సంఘటన నందిగామ మండలంలోని హరిహర పత్తి పరిశ్రమలో శుక్రవారం రాత్రి జరిగింది. పరిశ్రమ నిర్వాహకుడు కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నందిగామ మండలంలోని అయ్యప్ప టెంపుల్ సమీపంలో గల హరిహర కాటన్ జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ పరిశ్రమలో శుక్రవారం కార్మికులు పరిశ్రమలోని యంత్రాలను మొదలు పెట్టారు. ఈ క్రమంలో ప్యానెల్ బోర్డు వద్ద స్విచ్ ఆన్ చేయగా, అకస్మాత్తుగా ప్యానల్ బాక్స్ నుంచి మంటలు చెలరేగాయి. దీంతో పరిశ్రమ ఆవరణలో పెద్ద ఎత్తున నిల్వ ఉంచిన పత్తికి వ్యాపించాయి. వెంటనే అప్రమత్తమైన పరిశ్రమ సిబ్బంది పరిశ్రమలో గల మోటార్లతో, మంటలు ఆర్పే సిలిండర్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్‌తో సంఘటన స్థలానికి చేరుకుని మంటలు ఇతర పత్తి నిల్వలకు వ్యాపించకుండా అదుపు చేశారు. దీంతో స్థానికులు, పరిశ్రమ నిర్వాహకులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా, అగ్ని ప్రమాదంలో సుమారు రూ.50లక్షల విలువ చేసే పత్తి దగ్ధమైందని పరిశ్రమ నిర్వాహకుడు కృష్ణారెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.





మంటలను ఆర్పుతున్న పరిశ్రమ సిబ్బంది

నీరు నిలువకుండా ఏర్పాట్లు

అయ్యప్ప సొసైటీ అండర్‌పాస్ ప్రత్యేకత



సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : ఎంత భారీ వర్షం వచ్చినా నీరు నిలవకుండా ఉండేందుకు అయ్యప్ప సొసైటీ అండర్‌పాస్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక పంపింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడమే కాకుండా నీరు సాఫీగా వెళ్లేలా పైప్‌లైన్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నారు. అయ్యప్ప సొసైటీ అండర్‌పాస్‌ను బుధవారం ప్రారంభించిన విషయం విదితమే. సుమారు ఆరుమీటర్ల లోతులో ఉండే ఈ అండర్‌పాస్ వద్ద వర్షాకాలంలో ముంపు సమస్య ఏర్పడే అవకాశముందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఎటువంటి సమస్య ఎదురుకాకుండా ఉండేందుకు అన్ని రకాల జాగ్రత్త చర్యలు పాటించినట్లు అధికారులు తెలిపారు. వర్షం కారణంగా వచ్చే నీటిని వెంటనే తోడేందుకు పంపింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనికోసం విద్యుత్ మోటర్‌ను ఏర్పాటుచేసినట్లు, ఒకవేళ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినా ఇబ్బందులు తలెత్తకుండా జనరేటర్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

అంతేకాకుండా నీరు గ్రావిటీద్వారా వెళ్లే విధంగా సుమారు రెండు కిలోమీటర్లవరకు పైప్‌లైన్‌ను కూడాఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వరదనీటి కాలువలో కలిసేవిధంగా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అయ్యప్ప సొసైటీ, కొండాపూర్ మార్గంలో సుమారు 10మీటర్ల వెడల్పు, ఐదున్నర మీటర్ల లోతులో రెండులైన్ల అండర్‌పాస్‌ను నిర్మించారు.

శాంతిస్వరూప్‌భట్నాగర్ మెమోరియల్ టోర్నమెంట్

ఉప్పల్ (నమస్తే తెలంగాణ) : ఉప్పల్‌లోని సీఎస్‌ఐఆర్-ఎన్‌జీఆర్‌ఐలో 49వ శాంతిస్వరూప్ భట్నాగర్ మెమోరియల్ అవుట్‌డోర్ జోనల్స్ టోర్నమెంట్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ క్రికెట్ క్రీడాకారుడు, హైదరాబాద్ రంజీటీం కెప్టెన్ అంబటి రాయుడు హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పావురాన్ని విడుదల చేశారు. వీటి తోపాటు స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డు వెబ్‌సైట్‌ను లాంచ్‌చేశారు. సీఎస్‌ఐఆర్‌కు చెం దిన వివిధ లాబోరేటరీస్ నుంచి 220 మంది క్రీడాకారులు హాజరైనారు. నాలుగు రోజుల పాటు జరుగనున్న క్రికెట్, వాలీబాల్ క్రీడలలో లక్నో, చెన్నై, కలకుడి, పుణే, బెంగుళూరు, గోవాలకు చెందిన టీంలు పాల్గొంటున్నాయి. ఈ కార్య క్రమంలో సీసీఎంబీ డైరెక్టర్ డా.రాకేశ్‌మిశ్రా, ఎన్‌జీఆర్‌ఐ డైరెక్టర్ డా.వీఎం. తివారి, ఎన్‌జీఆర్‌ఐ మాజీ డైరెక్టర్ డా.హెచ్‌కే.గుప్తా, ఎస్‌పీబీ సెక్రటరీ డా.ఆర్‌కే.సింహ, సీనియర్ శాస్త్రవేత్తలు శ్రీనగేష్, స్పోర్ట్స్ కన్వీనర్ డా.టి.విజయ్‌కుమార్, నర్సిరెడ్డి, దేవేందర్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



స్పోర్ట్స్‌ను ప్రారంభిస్తున్న అంబటిరాయుడు

ప్రతీ చిన్నారికి పోలియో చుక్కలు వేయాలి

జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ గణేశ్‌రావు



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ గణేశ్‌రావు

షాద్‌నగర్ టౌన్ : ప్రతీ చిన్నారికి పల్స్ పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ గణేష్‌రావు.. మెడికల్ ఆఫీసర్లకు, సూపర్‌వైజర్లకు, ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. ఈ నెల 28న నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో శుక్రవారం డివిజన్‌లోని మెడికల్ ఆఫీసర్లకు, సూపర్‌వైజర్లకు, ఆరోగ్య కార్యకర్తలకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో వ్యాధి నిర్మూలనలో భాగంగా చిన్నారులకు తప్పకుండా పోలియో చుక్కలను వేయించాలన్నారు. పోలియో బూత్‌లో చుక్కలు వేసే ముందు పిల్లలకు సరిపడా ఓపీవీ వయల్స్ ఉన్నాయో.. లేదో సరిచుకోవాలని పేర్కొన్నారు. మొదటి రోజు బూత్ స్థాయిలో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. 29, 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి పిల్లలకు పోలియో చుక్కలు వేయాలన్నారు. డివిజన్‌లో మొత్తం 49 ఉప కేంద్రాలు ఉన్నాయని, 0-5సంవత్సరాల పిల్లలు 31,959 మంది ఉన్నారని చెప్పారు. 294 పోలియో కేంద్రాలు, 31 రూట్స్, కఠినతర ప్రాంతాలు 79, సంచార బృందాలు 7, ప్రయాణ ప్రాంతాలు 10 ఉన్నాయన్నారు. మూడ్రోజులపాటు నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమంలో పిల్లలకు పోలియో చుక్కలు వేసేలా చూడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా పారా మెడికల్ ఆఫీసర్ ఉపేందర్, ఎస్ఓ కృష్ణ, డిప్యూటీ జిల్లా వైద్యాధికారి దినేశ్‌కుమార్, రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమ జిల్లా కో ఆర్డినేటర్ చందునాయక్, ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ శ్రీనివాసులు, డాక్టర్లు విజయలక్ష్మి, సత్యనారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం

- హెచ్‌సీఏ అధ్యక్షుడు వివేక్, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- తుర్కయాంజాల్‌లో టీటీటీఎల్ క్రీడలు ప్రారంభం



క్రికెట్ పోటీలను ప్రారంభించి మాట్లాడుతున్న హెచ్‌సీఏ అధ్యక్షుడు వివేక్, పక్కన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

హయత్‌నగర్ : గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.వివేక్ అన్నారు. హెచ్‌సీఏ ఆధ్వర్యంలో జి.వెంకటస్వామి మెమోరియల్ సహకారంతో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కమ్మగూడలోని జేబీ క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ టీ ట్వంటీ లీగ్ క్రికెట్ పోటీలను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డితో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 31 జిల్లాల నుంచి 32 జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ ఉన్నప్పటికీ ప్రోత్సాహం లేక యువత నిరుత్సాహంగా ఉందని పేర్కొన్నారు. యువతను క్రికెట్ వైపు ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని, రాబోయే రోజుల్లో అన్ని జిల్లాల్లో ఈ క్రీడలను నిర్వహిస్తామని చెప్పారు. రెండు, మూడు జిల్లాలకు కలిపి ఒక ప్రాంతంలో ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. టీటీఎల్‌కు విస్తృత ప్రచారం కల్పించి తెలంగాణ వ్యాప్తం చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం ఉండి ప్రోత్సాహకం లేక నిరాదరణకు గురైన యువతను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభ్యున్నతికి ప్రభుత్వం నిధులు కేటాయించిందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గుండ్లపల్లి హరిత ధన్‌రాజ్‌గౌడ్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, సర్పంచ్ వలిగె బాబు, ఎంపీటీసీ కొత్తకుర్మ సత్తయ్య, ఉప సర్పంచ్ కోశిక అయిలయ్య, నాయకులు కందాడి లక్ష్మారెడ్డి, అపెక్స్ సభ్యుడు హనుమంతరెడ్డి, టీటీఎల్ డైరెక్టర్ ఆగమ్‌రావు, జిల్లా కోఆర్డినేటర్ జితేందర్‌రెడ్డి, కో స్పాన్సర్ భరత్‌రెడ్డి పాల్గొన్నారు.

'నమస్తే' ముత్యాల ముగ్గుల పోటీలు..

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : సంక్రాంతి పండుగ అంటేనే ముగ్గుల.. మగువలు వాకిళ్లలో ముగ్గులుపేర్చి ప్రకృతి ఆరాధించే ఈ పండుగ తెలంగాణ ఆడపడుచులు ఎంతో ఆడంబరంగా జరుపుకుంటారు. ఈ పండుగను పురస్కరించుకుని నమస్తే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముత్యాల ముగ్గుల పోటీలను నిర్వహిస్తోంది. దీంట్లో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 7 ప్రాంతాల్లో పోటీలు జరగనున్నాయి. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలకు గాను రూ.5000, 3000, 2000 మరో పది మందికి కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడం జరుగుతుంది. పోటీలు జరిగే ప్రాంతాలు, ఇతర వివరాలు పాఠకుల కోసం..

పోటీలు జరిగే ప్రదేశాలు..

ఎల్బీనగర్

తేదీ : జనవరి 7న (ఆదివారం)
సమయం : ఉదయం 10 గంటల నుంచి
నిర్వహించు స్థలం : వనస్థలిపురం డివిజన్‌లోని వెంకటరమణ కాలనీ బస్టాప్ మైదానం.
సంప్రదించాల్సిన నెంబర్లు : 94905 69085, 98481 11126.

ఇబ్రహీంపట్నం

తేదీ : జనవరి 10, (బుధవారం)
నిర్వహించే సమయం : ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు.
నిర్వహించే స్థలం : యాచారం హైస్కూల్ గ్రౌండ్.
సంప్రదించు ఫోన్ నెంబర్లు : 94417 57688

ఉప్పల్

తేదీ : జనవరి 7(ఆదివారం)
సమయం : ఉదయం 9 గంటల నుంచి ప్రారంభం
నిర్వహించు స్థలం : ఏఎస్‌రావునగర్ డివిజన్‌లోని కమలానగర్ సీనియర్ సిటిజన్ భవనం, మండల ప్రాథమిక పాఠశాల మైదానం
సంప్రదించు ఫోన్ నెంబర్లు : 9949200882, 9908245272

కుత్బుల్లాపూర్

తేదీ : జనవరి 8, 2018(సోమవారం),
సమయం : ఉదయం 11 గం, నుంచి 1 వరకు,
నిర్వహించే స్థలం : సత్‌గ్యాన్ హై స్కూల్ మైదానం, చింతల్, వేంకటేశ్వర్‌నగర్ కాలనీ, కుత్బుల్లాపూర్
సంప్రదించు ఫోన్ నెంబర్లు : 91827 77489, 95509 82429, 70365 72458

ఖైరతాబాద్

తేదీ : జనవరి 11న (గురువారం)
సమయం : ఉదయం 10 గంటల నుంచి
నిర్వహించుస్థలం : ప్రసాద్ ఐమ్యాక్స్ పక్కన. ఉదయం 11 గంటల నుంచి ,
సంప్రదించు ఫోన్ నెంబర్లు : 87904 69357, 96663 33681

శేరిలింగంపల్లి

తేదీ : 9వ తేదీన (మంగళవారం)
సమయం : ఉదయం 10 గంటల నుంచి
నిర్వహించు స్థలం : చందానగర్ పీజేఆర్ స్టేడియంలో.
సంప్రదించు ఫోన్ నెంబర్లు : 9949701036, 8142535336.

కూకట్‌పల్లి

తేదీ : జనవరి 9న (మంగళవారం)
సమయం : ఉదయం 9 గంటల నుంచి
నిర్వహించు స్థలం : మూసాపేట చిత్తారమ్మ దేవాలయ ఆవరణ (మున్సిపల్ కార్యాలయం పక్కన)
సంప్రదించాల్సిన నెంబర్లు : 96403,76183, 93939,91517, 93935,86058